నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
గురువారం | 13 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-జహీరాబాద్



రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఓ డీసీఎం వాహనాన్ని పోలీసులు, సివిల్ సప్లయ్ అధికారులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఆ వాహనం నుంచి 115 క్వింటాళ్ల రేషన్ బియాన్ని స్వాధీన పర్చుకున్నారు. చిరాకుపల్లి ఎస్సై రాజేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చిరాగ్‌పల్లి పోలీసులు, సివిల్ సప్లయ్ అధికారులు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వద్ద గల ఆర్టీపీ చెక్ పోస్ట్ వద్ద బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా.. కేఏ32 సీ0906 అనే నెంబర్ గల డీసీఎంలో రేషన్ బియ్యాన్ని హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా పట్టుకున్నారు. ఆ వాహనంలో మొత్తం 115 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుబడినట్టు ఎస్ఐ చెప్పారు. దాంతో బియ్యం యజమానులు శివానంద, వెంకట రాథోడ్, పాండు, డీసీఎం యజమాని సిద్దు, డ్రైవరు సంగమేష్ ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

డీసీసీబీ బ్యాంక్ అధికారుల క్షేత్ర పర్యటన

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలో గల డీసీసీబీ బ్యాంక్‌ను బుధవారం ఏజీఎం జి. శ్రీనివాస్ సందర్శించారు. అనంతరం డిపాజిట్లు, సి కేవైసి, లోన్లు, రికవరీపై సమగ్రంగా చర్చించారు. అలాగే, గృహ రుణ ,వ్యవసాయ ఋణాలకు సంబంధించిన క్షేత్ర స్థాయి పర్యవేక్షణ నిర్వహించారు. అనంతరం పీఏసీ ఎస్ జగదేవ్‌పూర్‌ను సందర్శించి, ఋణాలు, రికవరీ ప్రాసెస్‌పై సమీక్ష జరిపారు. బ్యాంక్ ఔట్ స్టాండింగ్, డిపాజిట్లు పెంచాల్సిన అవసరాన్ని ఆయన సూచిస్తూ, ప్రతి ఉద్యోగికి ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సమావేశానికి బ్యాంక్ మేనేజర్ కె. నాగభూషణం, ఫీల్డ్ ఆఫీసర్ గోవర్ధన్, అసిస్టెంట్ మేనేజర్ షేక్ సమద్, అలాగే క్యాషియర్, కౌంటర్ స్టాఫ్ యూసుఫ్, రమ్య, శివాని, భాను తదితరులున్నారు.

బీసీ రిజర్వేషన్లు తేలాకే... స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం



- బడ్జెట్ సమావేశంలో చట్టం చేసే యోచన
- టెన్త్, ఇంటర్ పరీక్షల తర్వాతే పంచాయతీ ఎన్నికలా..?
- ఎన్నికల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ అదిగో ఇదిగో అంటూ వార్తలొస్తున్నాయి. ముందుగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలా...? గ్రామ పంచాయతీ ఎన్నికలా..? అనే చర్చ కూడా జోరుగా సాగింది. అధికార యంత్రాంగం ఇప్పటికే ఎన్నికల నిర్వహణ పనుల్లో నిమగ్నమైంది. అయితే తాజా పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను తేల్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం బావిస్తున్నట్లు లీక్‌లు వస్తున్నాయి. బడ్జెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై చట్టం చేయాలని ప్రభుత్వం బావిస్తుంది. అట్టి చట్టాన్ని కేంద్రానికి నివేదిస్తారు. అంతలోపు రాష్ట్రంలో టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షలొస్తున్నందున ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం వీలుకాదనే సంకేతాలను ప్రభుత్వ పెద్దల నుంచి వస్తున్నాయి.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం రాజ్యాంగా ఉల్లంఘనవే అవుతుందని పలువురు రాజ్యాంగ నిపుణులు పేర్కొంటున్నారు. 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు కట్టబెట్టిన అధికారాల్ని పాలకులు కాలరాస్తూ వస్తున్నారు. ప్రతి ఐదేళ్లకోసారి విధిగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా వరసగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిస్తున్నారు. గ్రామ పంచాయతీల పాలక వర్గం పదవి కాలం ముగిసిన తర్వాత స్పెషలాఫీసర్లను పెట్టారు. ఏడాది దాటినా ఎన్నికలు జరపలేదు. జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు కూడా పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనే కొనసాగుతుంది. తాజాగా సహకార సంఘాల పదవి కాలం కూడా ముగుస్తుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ రాబోతుందంటూ రోజు ఏదో ఒకరకమైన చర్చ మాత్రం నడిచింది. ముందుగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వస్తాయని... లేదు గ్రామ పంచాయతీలకే ఎన్నికలు జరుపుతారనే చర్చలు కూడా జోరుగా సాగాయి. మరో పక్క జిల్లా అధికార యంత్రాంగం మాత్రం స్థానిక సంస్థల ఎన్నికల పేర అడావుడిగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటర్ల జాబితాల్ని సిద్దం చేశారు. ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందికి దశల వారిగా శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇదంతా ఒక భాగమైతే రాష్ట్ర ప్రభుత్వం మదిలో మెదిలే అంశాలు మరోలా ఉన్నాయి.

బీసీ రిజర్వేషన్లు తేలిన తర్వాతే నిర్ణయం

గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మున్సిపల్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఆ మేరకు రాష్ట్రంలో కుల గనణన కూడా పూర్తి చేసింది. బీసీ జనాభాను బట్టి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అయితే బీసీ జనాభా లెక్కలు, రిజర్వేషన్ల విషయంలో ప్రత్యేకమైన చట్టం చేయాల్సిన అవసరముంది. అందు కోసం బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం బావిస్తుంది. బడ్జెట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లును చర్చకు పెట్టి చట్టాన్ని ఆమోదించాలనేది సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం అభిప్రాయంగా చెబుతున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయాన్ని తేల్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం బావిస్తున్నట్లు సమాచారం.

టెన్త్, ఇంటర్ పరీక్షలు

టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ ఇప్పటికే ఖరారైంది. ముందుగా మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తారు. అదే విధంగా మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగుతాయి. ఇంటర్, టెన్త్ పరీక్షలు మార్చి మొదటి వారం నుంచి ఏప్రిల్ మొదటి వారం వరకు జరుగనున్నందున స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం సాధ్యపడదు. ఎండా కాలం కావడమే కాకుండా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్య సమస్యనే కాకుండా పరీక్షల విధుల్లో ఉండే ఉపాధ్యాయ, లెక్చరర్లే ఎన్నికల విధుల్లోనూ పాల్గొనాల్సి ఉంటుంది. అందుకే పరీక్షల షెడ్యూల్ పూర్తికాకుండా అదే సమయంలో ఎన్నికలు జరపడం వీలుకాదు. అందుకే టెన్త్, ఇంటర్ పరీక్షలు పూర్తయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపితే బాగుంటుందనే ఆలోచన కూడా ప్రభుత్వం చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సహచర మంత్రివర్గంతోనూ ఇవే విషయాలపై చర్చించినట్లు సమాచారం.

ఏర్పాట్లలో అధికార యంత్రాంగం

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లతో పాటు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను కూడా అధికార యంత్రాంగం చేస్తోంది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల కలెక్టర్లు, జిల్లా పరిషత్, మండల పరిషత్ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు ఎన్నికల ఏర్పాట్లలో ఉన్నారు. ఓటర్ల జాబితాలు సిద్దం చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వాళ్లకు శిక్షణ ఇస్తున్నారు. బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు నిర్వహించనున్నంటున లోతైన అవగహన కల్పిస్తున్నారు. రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఎప్పుడు షెడ్యూల్ విడుదల చేసినా వెంటనే ఎన్నికలు జరిపేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్దంగా ఉండాలని కలెక్టర్లు కసరత్తు చేస్తున్నారు.

మెదక్ జిల్లాలో నాణ్యమైన విద్యుత్ అందించాలి

నవతెలంగాణ -మెదక్



మెదక్ జిల్లాలో నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు విద్యుత్తు శాఖ రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ ఇంజనీర్ బాలస్వామి తెలిపారు. జిల్లాలో మెదక్ పట్టణం, బాలానగర్‌లో కొత్త విద్యుత్తు సబ్‌స్టేషన్ల ఏర్పాటు చేశామని తెలిపారు. నిమిషం కూడా విద్యుత్తు అంతరాయం లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రణాళికపై విద్యుత్తు శాఖ రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ ఇంజనీర్ బాలస్వామి, ఎస్సీ శంకర్‌తో సమీక్షించారు. అంతకుముందు మెదక్ జిల్లా విద్యుత్తు సర్కిల్, (ఎస్ఈ) కార్యాలయంలో జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలతో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ విద్యుత్తు వినియోగదారులకు వేసవి కాలం దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం నిమిషం పాటు కూడా విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారుల నుంచి మొదలుకొని గ్రామంలోని ప్రతి ఒక్క సిబ్బందికి అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మండలంలోని బాలానగర్‌లో 33/11 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్లను నిర్మించడం జరుగుతుందని అందుకు మెదక్ పట్టణానికి మూడెకరాల్లో, బాలానగర్ సబ్‌స్టేషన్‌కు ఎకరా స్థలం సేకరణ కూడా జరిగిందని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి వివరించారు.అలాగే జిల్లాలో ఎక్కడైనా విద్యుత్తు మీటర్లు పాడైనా, ఇబ్బందులు తలెత్తినా సంగారెడ్డి వెళ్ళాల్సిన పరిస్థితి ఉందని మీటర్ టెస్టు ల్యాబ్ (ఎంటీఎల్)ను మెదక్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మెదక్ జిల్లాలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంత్ రవిదాస్ జయంతి సందర్భంగా నివాళ్లు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సంఘం కార్యాలయంలో సంత్ రవిదాస్ 648వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్,



సోషల్ మీడి యా కన్వీనర్ బి.పురుషోత్తం, జిల్లా కార్యదర్శి జెల్ల సురేష్, జోగ్యల్ల రాజు, బి.రమేష్, కాడి రాజు, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం..శివపార్వతుల కళ్యాణం

నవతెలంగాణ-శివ్వంపేట:

మండల కేంద్రమైన శివ్వంపేటలో అతి పురాతనమైన హరిహర మల్లిఖార్జున ఆలయంలో (శివాలయంలో) మాఘ పౌర్ణమి సందర్భంగా బుధవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. శివ్వంపేటకు చెందిన శివగురుస్వాములు కొడకంచి గణేష్ గౌడ్, స్వాతి, వజ్జ రాజు, వినోద దంపతుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ క్రతువును వేద మంత్రోచ్చరనలతో ఘనంగా జరిపించారు. కల్యాణ వేడుకల అనంతరం స్వామివారికి పంచామృత రుద్రాభిషేకం, ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజలను వీరప్ప గురూజీ మంత్రోపదేశాలతో గణేష్ గౌడ్, రాజు దంపతుల చేతులమీదుగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు శివ స్వాములు శివయ్య నామ స్మరణతో పాడిన భక్తి గీతాలతో భక్తులను ఉత్తేజపరిచారు. శివపార్వతుల కళ్యాణ వేడుకలకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, శివస్వాములు,మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను ఆపేయాలి

- హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్యారానగర్ డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను వెంటనే ఆపేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి కి బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం మాణిక్ మాట్లాడుతూ.. గుమ్మడిదల మండలం ప్యారానగర్ గ్రామ పరిసర ప్రాంతంలో జీహెచ్ఎంసి పరిధిలోని చెత్త వేయడానికి డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు నిర్మాణ పనులను చేపట్టడం ప్రజాభిప్రాయానికి వ్యతిరేకమన్నారు. ప్యారానగర్ గ్రామంలోని సర్వే నెంబర్ 40,41లో గల 152 ఎకరాలు భూమిని 2015లో కేటాయించినప్పటికీ 13గ్రామాల ప్రజలు గ్రామ పంచాయతీలో డంపింగ్ యార్డ్ వద్దు అని తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపించారన్నారు. కొంతమంది రైతులు తమ పట్టా భూములు ఉన్నాయని హైకోర్టును ఆశ్రయించగా.. గ్రామంలోని 750 ఎకరాల భూమిని సర్వే చేసి బౌండరీస్ పెట్టాలని అప్పటివరకు ఎటువంటి పనులు చేయొద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. కానీ పిసిబి ఫారెస్ట్ అనుమతులు ఉన్నాయనే సాకుతో డంపింగ్‌యార్డ్ పనులు ప్రారంభించడం దారుణమన్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ప్రమాదం గుణపాఠం తీసుకోకుండా ప్రజలకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టడం సరికాదన్నారు. నర్సాపూర్ ఫారెస్ట్ 1750 హెక్టార్లలో విస్తరించి ఉన్నదని ఈ ప్రాంతంలో పలు చెరువులు కుంటలు ఉన్నాయని, సైతం నర్సాపూర్ పెద్ద చెరువు కాలుష్యం బారినపడే అవకాశం ఉందన్నారు. నర్సాపూర్ పెద్ద చెరువు నుండి కాసాల చెరువు అక్కడి నుండి మంజీరా నది కూడా డంపింగ్ యార్డ్ తో కలుషిత చేరే ప్రమాదం ఉందన్నారు. ఇదే జరిగితే మంజీర నది ఎడారిగా మారే పరిస్థితి ఏర్పడతుందన్నారు. పశువులు, పక్షులు, జంతువులు, ప్రకృతికి సంపద కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. డంపింగ్ యార్డ్‌తో గుమ్మడిదల మండలంలోని 17 గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతారన్నారు. ఎయిర్ సర్వీస్ అధికారులు సైతం డంపింగ్ యార్డ్ వ్యతిరేకిస్తున్నారన్నారు. వాటన్నిటిని పట్టించు కోకుండా మొండిగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ పనులను ఆపేయాలని, హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి. కృష్ణ, నాయకులు అశోక్, బి.దత్తు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమన్వయ లోపం.. కార్యదర్శులపై ప్రతాపం

- పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్ మధ్య వాగ్వాదం

నవతెలంగాణ-ఝరాసంగం



ప్రజాపాలనలో స్వీకరించిన రేషన్‌కార్డుల దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియలో పంచాయతీ కార్యదర్శులకు, స్థానిక తహసీల్దార్‌కు మధ్య బుధవారం వాగ్వివాదం జరిగింది. పంచాయతీ కార్యదర్శులు గత కొన్ని రోజుల క్రితం నుంచి లబ్ధిదారుల దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో ఎక్సెల్ సీట్లు నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని తుమ్మన్‌పల్లి గ్రామానికి ఇన్చార్జి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఈశ్వర్ ప్రజాపాలన దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో సబ్మిట్ చేయలేదని.. ఆయనపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు తహసీల్దార్ మంగళవారం లేఖ రాశారు. దాంతో మండల పంచాయతీ కార్యదర్శులు తహసీల్దార్ కార్యాల యంలో గొడవకు దిగారు. తామంతా ప్రజాపాలనలో రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు కలిసి ఒక కుటుంబ సభ్యుల్లా విధులు నిర్వర్తించామని పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. గ్రామ సభల అనంతరం తామంతా రేషన్ కార్డుల దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో సబ్మిట్ చేస్తామని చెప్పినా.. తహసీల్దార్ కానీ, డీటీ కానీ, కంప్యూటర్ ఆపరేటర్లు గాని దరఖాస్తులను స్వీకరించలేదన్నారు. కానీ స్థానిక తహసీల్దార్ తిరుమల్ రావు తమపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అనడం ఏమిటని ప్రశ్నించారు. గురువారం (నేడు) ఎంపీడీవోకు వినతి పత్రం అందించి విధులను బహిష్కరిస్తామన్నారు. అంతేకాకుండా స్థానిక తహసీల్దార్ బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామన్నారు.

సాయం కోసం విలేకరన్న ఎదురుచూపులు

- ఇటీవలే కాలుకు తీవ్ర గాయం
- వైద్యానికి మూడు లక్షలపైనే ఖర్చు..
- పేద కుటుంబం కావడంతో భారమవుతున్న చికిత్స

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ ఉమ్మడి మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిత్యం కొట్లాడుతున్న విలేకరి బాలరాజ్ నేడు ఆపన్నహస్తాల కోసం ఎదురు చూస్తున్నాడు. దరిమిలా వచ్చిన తన వైద్య చికిత్సకు సాయం చేయాలని దాతలకు విజ్ఞప్తి చేస్తున్నాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ మేతరి బాలరాజ్ తన సొంత ఇంట్లో ఇటీవలే మరుగుదొడ్డిలో ప్రమాదవశాత్తు కాలుజారి పడ్డాడు. దాంతో ఆయన కాలుకు తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. అయితే అక్కడ పరిశీలించిన వైద్యులు.. ఆయన వైద్యానికి సుమారు మూడు లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. వారిది రెక్కాడితే గానీ డొక్కడని కుటుంబం కావడంతో అన్ని డబ్బులు ఎలా తేవాలో తెలియక ఆందోళనలో ఉన్నారు. ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఆపన్న హస్తం అందించాలని కన్నీటిపర్యతం అవుతున్నారు. సాయం చేయాలనుకునే వారు 9502774976 కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా ఎవరైనా తోచిన సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేకాకుండా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పందించి.. ఒక జర్నలిస్టు వైద్యానికి తమవంతు సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు..

ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యం

ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఆకెళ్ళ

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యమని, ఇది ఉత్పాద కతను పెంచడంతో పాటు ప్రజారోగ్యం మెరుగుపరచడం, అసమాన తలను తగ్గించడం వంటి దీర్ఘకాలిక సామాజిక ప్రయోజనాలకు దారితీస్తుందని డాక్టర్ రెడ్డీస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ళ వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో బుధవారం 'ఫార్మా స్యూటికల్, ఆరోగ్య శాస్త్రాలలో సమగ్ర ధోరణులు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడ్రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆలోచనలు, ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన మార్పిడికి వేదికగా ఈ సదస్సు ఉపకరిస్తోంది. ఆర్థిక పరిమితులు, రాజకీయ సమస్యలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన శ్రామిక శక్తి వంటి సవాళ్లను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగం (యూహెచ్ సీ) ఎదుర్కొంటోందని డాక్టర్ ఆకెళ్ళ తెలిపారు. యూహెచ్ సీని ప్రోత్సహించడంలో కీలకమైన సాధనాలుగా కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ హెల్త్‌కేర్, టెలిమె డిసిన్, వ్యక్తిగతీకరించిన వైద్యం వంటి వినూత్న పరిష్కారాలను ఆయన సూచించారు. ప్రతీ పౌరుడికీ మందులు సరమైనవిగా ఉండేలా నిర్ధారించుకోవాలని డాక్టర్ ఆకెళ్ళ స్పష్టీకరించడంతో పాటు ఈ ప్రయత్నంలో సహకరించాలని శాస్త్రీయ సమాజానికి ఆయన పిలు పునిచ్చారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న సీడీఎస్ సీవో హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.రామ్ కిషన్ మాట్లాడుతూ.. సామాన్య రోగులకు మంచి ఔషధం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, విశ్వవ్యాప్తంగా దాదాపు 7,129 వ్యాధులు ఉండగా, అందులో 85 అతి ప్రమాదకరమైనవన్నారు. ఆరోగ్య సంస్కరణలు, క్లినికల్ ట్రయల్స్, పరిశోధనలలో భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన వివరించారు. నాణ్యత, భద్రత, సామర్థ్యాన్ని నిర్ధారించడం ద్వారా సామాన్య జనాభా కోసం నూతన చికిత్సా ఔషధాలను అభివృద్ధి చేయడానికి విద్యా సంస్థలు, పరిశ్రమ, నియంత్రణ సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించే సమగ్ర విధానం ఆవశ్య తను ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రెడ్డీస్ ప్రధాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ పరిమల్ మిశ్రా, హైదరాబాద్ నైపర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ నండూరి, పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వినోద్ కుమార్, క్రోయేషియాలోని సెంటర్ ఫర్ ఇన్ఫర్మేటిక్స్ శాస్త్రవేత్త డాక్టర్ జురికా నోవాక్ వంటి నిపుణులు పలు అంశాలపై ప్రసంగించారు.తొలుత, జ్యోతి ప్రజ్వలన చేసి అబ్‌స్ట్రాక్ట్ పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించడంతో ఈ మూడ్రోజుల సదస్సు శ్రీకారం చుట్టుకుంది. సదస్సు నిర్వాహకులు డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ ఆశిష్ రంజన్ ద్వివేది స్వాగతవచనాలు పలుకగా, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థిని స్వప్నిక చేసిన కూచిపూడి నృత్యం, అధ్యాపకుడు డాక్టర్ గటాడి శ్రీకాంత్ ప్రార్థనా గీతం ప్రేక్షకులను అలరించాయి. ఈ సదస్సు శుక్రవారం వరకు కొనసాగనుంది. ఫార్మా స్యూటికల్, ఆరోగ్య శాస్త్ర రంగాలలో సహకారం, ఆవిష్కరణలు పెంపొందించే లక్ష్యంతో విభిన్న ప్రసంగాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

సెక్యూరిటీ గార్డ్స్‌కు కనీస వేతనాలు అమలు చేయాలి

- ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఎక్సలెంట్ మేనేజ్మెంట్ సర్వీస్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్‌కు కనీస వేతనాలు అమలు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పిం చాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డీసీఎల్ రవీందర్‌రెడ్డికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఎక్సలెంట్ మేనేజ్మెంట్ సర్వీస్‌లో వివిధ పరిశ్రమలు, ఫంక్షన్ హాల్, హోటల్స్, బేకరీస్ దగ్గర పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్‌కి కనీస వేతనాలు ఇవ్వ కుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. వేతనాలు అడిగిన సెక్యూరిటీ గార్డ్స్‌పై బెదిరింపులకు పాల్పడుతున్న యాజ మాన్యం పై చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమన్నారు. యాజ మాన్యం వలన సెక్యూరిటీగార్డ్స్ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జీవో ప్రకారం కనీస వేతనం రూ.19 వేలు ఇవ్వాలి కానీ ఎక్సలెంట్ మేనేజ్మెంట్ సర్వీస్ వాళ్లు రూ.12,000 ఇస్తామని చెప్పి ఇప్పుడు రూ.10,000 మాత్రమే ఇస్తున్నారన్నారు. 12 గంటల పాటు డ్యూటీ చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సెక్యూరిటీ గార్డ్స్‌కు పని భారం తగ్గించి.. జీవో ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఇబ్బందులు పెడుతున్న ఎక్సలెంట్ మేనేజ్మెంట్ సర్వీస్ యాజమాన్యం పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సెక్యూరిటీ గార్డ్స్ అందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరా టం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శివ, లక్ష్మణ్, యాదగిరి, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు

హాజరై ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ సమీపంలో కొండపై వెలసిన గండ బైరుండా లక్ష్మీ నరసింహస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి . మొదటి రోజు బుధవారం కళ్యాణము, సామూహిక సత్యనారాయణ వ్రతం, కార్యక్రమం జరిగింది. ఈ ఉత్సవాలకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఆవుల రాజిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ గుప్తా, లలితా నర్సింగ్ నాయక్, సురేష్ నాయక్, నరేందర్ రెడ్డి తదితరులు హాజరై గండ బైరుండా లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ జాతర ఉత్సవాల సందర్భంగా గ్రామానికి చెందిన చంది శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అమీన్‌పూర్ తహసీల్దార్ రాధ హెచ్చరించారు. అమీన్‌పూర్ మండలంలోని ఇటీవలే అమీన్‌పూర్ మున్సిపాలిటీలో విలీనమైన దయారా గ్రామపంచాయతీ పరిధిలో గల సర్వే నంబరు 30లో కొంతమంది ప్రభుత్వ భూములను ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. దాంతో పలువురు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంలో అధికారులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో రెవెన్యూ ఉన్నతాధికారుల ఆదేశాలతో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు రఘునాథ రెడ్డి, శ్రీమాన్ రాజు సిబ్బందితో కలిసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను ఎవ్వరూ ఆక్రమించినా చర్యలు తప్పవన్నారు. ముందస్తు జాగ్రత్తగా వార్నింగ్ బోర్డులను ఏర్పాటు చేశామని తెలిపారు. వినియోగదారులు సైతం ప్లాట్లు కొనుగోలు చేసే సమయంలో ఒకటికీ రెండు సార్లు క్రాస్ చేక్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూము లను ఆక్రమిస్తే.. ఎవ్వరైనా మా దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఆడపిల్లలను చదివించాలి.. రక్షించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆడపిల్లలను చదివించాలి, రక్షించాలి, ఎదగనివ్వాలి.. బతికని వ్వాలని డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ సి.శ్రీధర్‌రావు అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 'భేటీ బచావో.. భేటీ పడావో' దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అటవి శాఖ రాజంపేట కార్యాలయంలో బుధవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడపిల్ల ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం కార్యాలయంలో మొక్కలు నాటారు. డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ సి.శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. ఆడపిల్లలను రక్షించాలి.. వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో చంద్రకళ, జిల్లా మహిళ సాధికారత కేంద్రం సమన్వయ కర్త పల్లవి, అడవి శాఖ అధికారులు విమల, విశాల తదితరులు పాల్గొన్నారు.

మాయమవుతున్న ఎర్రమట్టి గుట్టలు



- మైనింగ్ అనుమతులు లేకుండానే తవ్వకాలు
- మండలంలోని వెంచర్లకు తరలింపు
- యథేచ్ఛగా తవ్వుతున్నా.. పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి గండి

నవతెలంగాణ-ఝరాసంగం

సహజ సిద్ధంగా వెలసిన ఎర్రమట్టి గుట్టలు.. రియల్ ఎస్టేట్ ముసుగులో వెలుస్తున్న అడ్డగోలు వేంచర్‌లతో ఎక్కడికక్కడ మాయమౌతున్నాయి. ప్రభుత్వ భూముల్లో ఉన్న గుట్టలతో పాటు పట్టా భూముల్లో ఉన్న గుట్టలను సైతం రియల్ వ్యాపారులు వదలడం లేదు. పగటి పూట మట్టిని తరలిస్తే అందరు గమనిస్తారని భావించిన రియల్ మాఫియా.. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత జేసీబీలతో తవ్వి టిప్పర్‌ల ద్వారా వెంచర్‌లకు తరలిస్తున్నారు. ఝరాసంగం మండల పరిధిలోని మాచునూర్, కుప్పానగర్, కొల్లూర్, చీలేపల్లి, ఛిల్కెపల్లి, ఏడాకులపల్లి, గుంతమర్పల్లి, గినియార్‌పల్లి, ఛీలెమామిడి గ్రామాల్లో ఉన్న ఎర్ర మట్టి గుట్టల్లో.. మట్టి మాఫియా మూడు పవ్వులు ఆరు కాయలుగా గుట్టు చప్పుడు కాకుండా సాగుతోంది.

మైనింగ్ పర్మిషన్ లేదు.. ప్రభుత్వ ఆదాయానికి గండి

మట్టి గుట్టలు తవ్వడానికి స్థానిక పంచాయతీ అనుమతితో పాటు రెవెన్యూ, మైనింగ్ శాఖల అనుమతి ఉండాలి. కాని ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా మట్టిని తరలించి మట్టి మాఫియా సొమ్ము చేసుకుంటుంది. ఇదే సమయంలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ఎర్ర మట్టి తరలించే టిప్పర్ ధర దూరాన్ని బట్టి రూ.1000 నుంచి రూ.1500 వసూలు చేస్తున్నారు. ఇంత వ్యవహారం నడుస్తున్నా అధికారులు మిన్నకుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

మట్టి గుంతలతో పొంచి ఉన్న ప్రమాదం..

మట్టి తరలింపుతో ఏర్పడిన గుంతలలో వర్షాకాలం నీరు నిలుస్తుంది. ఈ నీటిలో సరదాగా ఈత ఆడడానికి పిల్లలు వెళ్ళుతుంటారు. దాంతో ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.అభివృద్ధి పేరుతో 10 గజాల లోతు వరకు గుంతలు తవ్వి మట్టిని తరలించారు. అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. వర్షా కాలంలో నీరు నిండితే ప్రమాదాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

అధికారుల మౌనం వెనుక మతులబు ఏంటి!

పెద్ద ఎత్తున మట్టి అక్రమంగా జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారుల ముందే టిప్పర్‌లలో ఎర్రమట్టిని తరలిస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఎవరైనా ప్రశ్నిస్తే లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయాలని సంబంధిత అధికారులు సమాధానం ఇస్తున్నారు. ఇదంతా చూస్తున్న వారు దీని వెనుక ఏదో మర్మం దాగి ఉందని అనుకుంటు న్నారు. సహజ సిద్ధంగా ఉన్న సంపదను కొల్లగొట్టి ప్రకృతికి కీడు కలిగిస్తున్నా చర్యలు తీసుకోక పోవడం దేనికి నిదర్శనం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు.

లైంగికదాడి యత్నం కేసులో మూడేండ్ల జైలు శిక్ష

రూ.5వేల జరిమానా

నవతెలంగాణ-కోహిర్

లైంగికదాడి యత్నం కేసులో ఓ వ్యక్తికి మూడేండ్ల కఠినకారాగార శిక్షతోపాటు రూ.5వేల జరిమానాను విధిస్తూ గౌరవ సెషన్స్ పోక్సో జడ్జి తీర్పు వెలువరించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కోహిర్ మండలంలోని మనియార్‌పల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించి.. మర్పల్లి మండలం కోట్‌మర్పల్లి గ్రామానికి చెందిన బేగరి అంజనేయులు ఆ బాలికపై లైంగికదాడి ప్రయత్నం చేశాడు. ఆ బాలిక గట్టిగా అరవడంతో అక్కడినుంచి పారిపోయాడు. ఈ విషయమై బాలిక తల్లి కోహిర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్‌హెచ్‌ఓ చెల్లా రాజశేఖర్ (ఎస్ఐ) ఇన్వెస్టిగేషన్ చేసి.. చార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన గౌరవ సెషన్స్ పోక్సో జడ్జి కే.జయంతి.. నిందితునికి మూడేండ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా నిందితుడికి శిక్షపడేలా ప్రభుత్వం తరుపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.సూర్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారి చెల్లా రాజశేఖర్, ప్రస్తుత ఎస్ఐ జి.సతీష్, భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ సౌజన్య, కోర్ట్ డ్యూటీ హెడ్ కానిస్టేబుల్స్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్, శంకర్, కోర్ట్ లైజనింగ్ అధికారి కె.సత్యనారాయణ ఎస్ఐలను ఎస్పీ రూపేష్ కుమార్ అభినందించారు.

ఈపీఎఫ్ ఖాతాదారులు కేవైసీ వివరాలు అందజేయాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఈపీఎఫ్ ఖాతాదారులు తమ కేవైసీ వివరాలు అందజేయాలని ప్రాంతీయ భవిష్య నిధి కమిషనర్ విశాల్ అగర్వాల్ ఖాతాదారులకు విజ్ఞప్తి చేశారు. ఈపీఎఫ్ ఖాతాదారులు (మరియు ప్రావిడెంట్ ఫండ్ మరియు ఇతర నిబంధనల చట్టం-1952 పరిధిలో వున్న సంస్థల యజమానులు) ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు లేని ఈపీఎఫ్ సేవలు పొందడం కోసం వారి యుఎన్‌ఏకి తమ కేవైసీ వివరాలు (ఆధార్, బ్యాంక్ ఖాతా మరియు పాన్) అప్డేట్ /సీడ్ చేయాలన్నారు. ఈ-నామినేషన్ కూడా అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

రేపు వార్డుల వారీగా ఓటరు జాబితా విడుదల

నవతెలంగాణ-వట్‌పల్లి

మండల పరిషత్ కార్యాలయంలో రేపు(శుక్రవారం) మధ్యాహ్నం రెండు గంటలకు గ్రామపంచాయతీ వార్డుల వారీగా ఓటర్ జాబితా విడుదల చేయనున్నట్టు ఎంపీడీవో శశి ప్రభా తెలిపారు. 21 గ్రామ పంచాయతీలకు సంబంధించి విడుదల చేయనున్న ఓటర్ జాబితాను పరిశీలించుకోవడానికి ఆయా గ్రామాలకు చెందిన రాజకీయ పార్టీల అధ్యక్షులు పాల్గొనాలన్నారు. ఓటర్ జాబితాలో తప్పిపోయిన పేర్లు, పొరపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మరోసారి వార్డుల వారీగా ఓటర్ జాబితాను విడుదల చేయనున్నట్లు చెప్పారు.

త్వరలోనే ముదిరాజ్ సంక్షేమ సమితి కమీటీల ఏర్పాటు



నవతెలంగాణ-జోగిపేట

ఉమ్మడి మెదక్ జిల్లాలోని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో త్వరలోనే ముదిరాజు సంక్షేమ సమితి కమిటీలు త్వరలో వేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి కన్వీనర్ బి. నారాయణ ముదిరాజ్ తెలిపారు. బుధవారం ఆయన జోగిపేటలో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ సమితి మ ుదిరాజు కులస్తుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలో సేవ చేసేందుకు ఆసక్తిగల ముదిరాజులు కమిటీలలోచేరాలని పిలుపు నిచ్చారు. ఆసక్తి గలవారు 8247262870ను సంప్రదించాలన్నారు. ఈనెల 5వ తేదీన నర్సాపూర్లో నిర్వహించిన సంకల్ప బేరి బహిరంగ సభకు హాజరైన ముదిరాజు కుల బాంధవులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.



రబీ పంటల డిజిటల్ సర్వే

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చాల్కి, హుస్సేన్‌నగర్, చీకుర్తి, అత్నూర్, హద్నూర్, రేజింతల్ తదితర గ్రామ వ్యవసాయ క్లస్టర్లలో రబీలో సాగు చేస్తున్న పంటలపై డిజిటల్ క్రాప్ సర్వే జరుగుతున్నదని మండల వ్యవసాయాధికారి అవినాష్ వర్మ తెలిపారు. అధికారులు నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి.. శనగ, జొన్న, చెరకు పంటలు ఎన్ని ఎకరాల్లో సాగు చేశారో వివరాలు సేకరించారు. మండల వ్యవసాయ అధికారి మాటాడుతూ.. ఇప్పటివరకు రెండు ఎకరాల్లోపు ఉన్న వారికి రైతు భరోసా డబ్బులు వచాయన్నారు. కార్యక్రమంలో ఏఈవో నాగేష్, సాయి కిరణ్ రెడ్డి,సాయిలు ఉన్నారు.

మందకృష్ణ మాదిగను కలిసిన అలిగే జీవన్



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

పద్మ శ్రీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను నారాయణఖేడ్ నియోజకవర్గ కన్వీనర్, న్యాయవాది అలిగే జీవన్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కిష్టాపూర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులను మించిన దైవం లేదు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

తల్లిదండ్రులను మించిన దైవం లేదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి బుధవారం నిర్వహించిన తల్లిదండ్రుల పూజా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక నాయకులతో కలిసి పూజ్య సంత్ ఆశారాం బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి హారతులు పట్టారు. అనంతరం పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాద పూజ చేసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో చంద్రారెడ్డి మాట్లాడుతూ... పిల్లలు తల్లిదండ్రులను గౌరవిం చాలని, వృద్ధాప్యంలో వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రుల గొప్పతనాన్ని విద్యార్థి దశ నుంచే వివరి ంచాలని యాజమాన్యానికి సూచించారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులకు తల్లిదండ్రులు, సమాజం పట్ల సంపూర్ణ అవగాహన కలిగే అవకాశం ఏర్పడుతుందన్నారు. చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ రాజి రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అంతిరెడ్డి గారి అనిల్ కుమార్ రెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి, కొత్వాల్ ఆనంద్ కృష్ణ రెడ్డి, కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి, నర్సింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

- అదనపు కలెక్టర్ మాధురి
- రిటర్నింగ్ అధికారులకు శిక్షణా తరగతులు



నవతెలంగాణ-సంగారెడ్డి

త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ మాధురి జిల్లాలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం సంగారెడ్డి జడ్పీ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, జిల్లా శిక్షణ నోడల్ అధికారి రామాచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ.. గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు. ఈ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఎన్నికల నిబంధ నలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి పూర్తి అవకాశం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించినా వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోది ంచినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి అతడితో పాటు ప్రతిపాదకుడు, మరో వ్యక్తి కలిపి గరిష్టంగా ముగ్గురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలో ప్రవేశం కల్పించాలన్నారు. అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనని ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని,ప్రతి అంశాన్ని అధికారికంగా పూర్తిగా పరిశీలించిన తరువాతే ఉపసంహరణకు అనుమతించాలని ఆదేశించారు.సమయపాలన కచ్చితంగా పాటించాలని, ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి,పోలింగ్,కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జడ్పిసిఇఓ స్వప్న, అదనపు డీఆర్‌డీఓ బాలరాజు, జిల్లాలోని ఎంపీడీవోలు, సంబంధిత ఎన్నికల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్లు బాగు చేయాలని రాస్తారోకో

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గంలో రోడ్లు బాగు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక మహా ఫంక్షనల్ రోడ్డు వద్ద బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్, సత్యగామా, అంత్వర్, జుక్కల్, చందాపూర్ గ్రామాలకు రోడ్ల సౌకర్యం కోసం కృషి చేశానన్నారు. ఈ రోడ్ల కోసం జీవో కూడా తీసుకువచ్చి ప్రారంభించే లోపల ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. అనంతరం ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయన్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి ఆయా రోడ్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పార్టీ మండలాధ్యక్షులు పరమేష్, ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, తాజా మాజీ సర్పంచులు వెంకటేశం, రాజు, సల్మాన్, కృష్ణ,మాజీ ఎంపీటీసీ ముజామిల్, నాయ కులు లక్ష్మణ్‌రావు అడ్వకేట్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్
- అధికారులకు పలు సూచనలు



నవతెలంగాణ-సంగారెడ్డి

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకోవాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో లోకల్ బాడీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలెక్షన్స్‌పై బుధవారం రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాటాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎస్‌హెచ్‌ఓలు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకోవాలన్నారు. ప్రతీ గ్రామాన్ని ప్రత్యేకంగా సందర్శించి, అక్కడి పరిస్థితలను తెలుసు కోవాలన్నారు. గత ఎన్నికల్లో అల్లర్లు సృష్టించిన వారిని సత్: ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేయాలని సూచించారు. ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ రోజు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాల్సిన కనీస వసతులను చూసుకోవాలన్నారు. ఎన్నికల దృష్ట్యా డబ్బు, మద్యం, క్రికెట్ కిట్ల పంపిణీ మరేయితరాలు అక్రమ రవాణా చేయకుండా జిల్లా వ్యాప్తంగా, సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేయాలని సూచించారు. ప్రజలెవరైన ఇతర పార్టీలను గాని, వ్యక్తులను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టొద్దని సూచించారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యక్తులపై, వాట్సప్ గ్రూప్‌లలో ఫార్వర్డ్ మెసేజ్ పెట్టిన గ్రూప్ అడ్మిన్‌లపై చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు, సిబ్బంది జిల్లా ప్రజలతో సత్: సంబంధాలు కలిగి, ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సమాచారాన్ని సేకరించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి కృషి చేయాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటలు హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని సూచిస్తూ.. జిల్లా కేంద్రం నుంచి ఎలాంటి సమాచారాన్ని అడిగిన త్వరితగతిన స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీఏ.సంజీవరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు



నవతెలంగాణ-జహీరాబాద్

కమ్యూనిటీ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్ వైద్యశాలలోని వివిధ విభాగాలను పరిశీలించి అందులో పంచిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి.. సమయపాలన పాటించకుండా ఎవరైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగు తుందన్నారు. వైద్యశాలకు వచ్చిన రోగుల పట్ల వైద్యులు సిబ్బంది మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని హితవుపలికారు. వైద్యశాలలో అందిస్తున్న సేవలు చూసి ఆయా శాఖల సిబ్బందిని అభినందించారు. రోగులకు పాలు, భోజనం నాణ్యంగా అందిస్తున్నారా లేదా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ సంగారెడ్డి వైద్యశాల సుప్రిండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యులు డాక్టర్ శేషు, డాక్టర్ నాగరాజ్ పాటిల్, డాక్టర్ కిరణ్ మై, డాక్టర్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొనసాగుతున్న న్యాల్కల్ ఉర్సు జాతర



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్‌లో హజ్రత్ పీర్ గైబ్ సాహెబ్ దర్గా ఉర్సు జాతర వైభవంగా కొనసాగు తుంది. న్యాల్‌కల్, నారాయణఖేడ్, ఝరా సంఘం, రాయికోడ్ మండలాలతో పాటు ఇతర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి.. మొక్కులు చెల్లించు కున్నా రు. ఈ కార్యక్రమ ంలో జాతర కమిటీ నిర్వాహ కులు యూనుస్ ఖాన్, దర్గా సేవకులు మక్బుద్ అల్లి, కమిటీ సభ్యులు భక్తులు ఉన్నారు.

కమ్యూనిటీ వైద్యశాలను జిల్లా వైద్యశాలగా అప్‌గ్రేడ్ చేయాలి



నవతెలంగాణ జహీరాబాద్

రాష్ట్రంలోనే ఉత్తమమైన సేవలు అందిస్తున్న జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలను జిల్లా వైద్యశాలకు అప్‌గ్రేడ్ చేయాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌కు సామాజిక కార్యకర్త మహమ్మద్ నిసార్ బృందం విజ్ఞప్తి చేసింది. గతంలో సంగారెడ్డిలో జిల్లా కేంద్రం వైద్యశాల ఉండేదని.. ప్రస్తుతం అక్కడ మెడికల్ కళాశాల రావడంతో అక్కడ ఉన్న జిల్లా వైద్యశాలను జహీరాబాద్‌కు తరలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న కమ్యూనిటీ వైద్యశాలలో ఉన్న సిబ్బంది మేరకు సేవలు అందిస్తున్నప్పటికీ జిల్లా వైద్యశాలను జహీరాబాద్‌కు తరలిస్తే జహీరాబాద్, నారాయణఖేడ్, తాండూర్‌లతోపాటు కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్నందున ఎంతోమంది రోగులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఎక్కడ ఏ ప్రమాదం సంభవించినా కమ్యూనిటీ వైద్యశాలలో ప్రథమ చికిత్స మాత్రమే నిర్వహించి బీదర్ జిల్లా వైద్యశాలకు తరలిస్తున్నారన్నారు. దాంతో ఎంతోమంది రోగులు తీవ్ర ఇబ్బందులకు గురై ప్రాణాలను సైతం కోల్పోతున్నారన్నారు. తక్షణమే జిల్లా వైద్యశాలను జహీరాబాద్‌కు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై మంత్రి దామోదర్ రాజనర్సింహకు కూడా మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నసిరుద్దీన్, రహీం, రాజు, చంద్రకాంత్, రాములు, నసీర్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తా చాటిన ఇష్ట విద్యార్థులు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీలలో ప్రవేశాలకోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సంగారెడ్డి పట్టణంలోని ఇష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. పి.కార్తీక్ 99.17శాతం సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చాడు. అందుకు గాను ఇష్ట విద్యాసంస్థల యాజమాన్యం వినోద్ కుమార్, అధ్యాపక బృందం ప్రత్యేక ఆ విద్యార్థికి అభినందనలు తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులను సత్కరించారు. ఈ సందర్భంగా ఇష్ట విద్యాసంస్థల డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. అనుభవం కలిగిన అధ్యాపక బృందం క్రమశిక్షణతో విద్యార్థులకు చదువుల్లో నైపుణ్యం అందించడంలో ఇష్ట కళాశాల ముందుందన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివితే ఎంతటి విజయమైన సాధించవచ్చన్నారు. ప్రణాళిక బద్ధంగా విద్యను బోధించడం తమ కళాశాల ప్రత్యేకత అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అధ్యాపక బృం దానికి ప్రత్యేక అభినందనలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, డాక్టర్ రవి కిరణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, షేక్‌ఇబ్రహీం, అకాడమిక్ ప్రిన్సిపాల్ ప్రభాకర్,అధ్యాపకబృందం పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీల పేరుతో మోస చేసిన కాంగ్రెస్

నవతెలంగాణ-సంగారెడ్డి

ఆరు గ్యారంటీలు అని చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు సంగారెడ్డి జిల్లా ప్రబారి శిల్పా రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిల్పా రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి అయిన చిన్నమైల్ అంజిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. చిన్నమలై అంజిరెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుడుల తరుపున ప్రశ్నిస్తారన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, పటాన్చెరు అసెంబ్లీ ప్రబారి శ్రీనివాస్ , సంగారెడ్డి ప్రబారి సుధా, కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్ నరసింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొల్కూర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
3
మెదక్
గురువారం | 13 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

మహిళలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రావాలి

- జిల్లా అదనపు ఎస్పి ఎస్. మహేందర్



నవతెలంగాణ-మెదక్

మహిళలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా అదనపు ఎస్పి ఎస్. మహేందర్ సూచించారు. మెదక్ జిల్లా షి టీం విభాగం ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీటీమ్‌కు పిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు షీటీంకు సంబంధించి క్యూఆర్ కోడ్ స్కానర్‌ను కలిగి ఉండాలన్నారు. షీటీం సభ్యులు నిరంతరం పర్యవేక్షించి ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆ లోకేషన్‌కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లోకేషన్‌కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీంకు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి గంగాధర్, బాల నర్సింలు, షీటీమ్ సిబ్బంది కానిస్టేబుళ్ల ప్రమీల, విజయ్, గంగామణి, స్వరూప, విజయరాణిలు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-మెదక్

జిల్లాలోని మీసేవ కేంద్రాలను ఈడియం సందీప్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పౌరులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ కమిషనర్ ఆదేశాలతో జిల్లాలోని మీసేవ కేంద్రాలను పరిశీలించి సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు. పౌరులు దగ్గర అదనపు చార్జీలు వసూలు చేయకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. మీసేవ కేంద్ర సేవలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

మితిమీరిపోతున్న అక్రమ మట్టిదందా వ్యాపారుల ఆగడాలు

- పరస్పర దాడులకు దిగుతున్న వర్గాలు
- అధికారుల నిర్లక్ష్యంతో ఆగని రాత్రి దందా
- కొండాపూర్, కూచారంలాంటి గ్రామాల్లో అక్రమ దందా
- ఇరు వర్గాల దాడులతో పోలీసులకు ఫిర్యాదులు
- ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో వ్యక్తి



నవతెలంగాణ-మనోహరాబాద్

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో అక్రమ మట్టి దందా వ్యాపారుల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. వర్గాలుగా విడిపోయి పరస్పర దాడులకు పాల్పడే స్థాయికి దందా చేరుకుంది. చేసేది రాత్రి దందా కావడంతో మద్యం మత్తులో ఎవరు ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. దానికి అధికారులు మద్దతు తెలుపుతుండడంతో అక్రమ మట్టి వ్యాపారుల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. మండలంలో ఇప్పటికే పలు మార్లు మట్టి వ్యాపారులు దాడులకు పాల్పడుతూ వాహనాలను సైతం పాడు చేసుకున్నారు. కాగా మండలంలోని కూచారంలో గత రెండు రోజుల క్రితం ఇరు వర్గాల మధ్య పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. అందులో ఒక వ్యక్తిని చితకబాదంతో అతను ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు తెలిసింది. రాత్రి దందాను అధికారులు పట్టించుకోకపోవడంతో మట్టి వ్యాపారులు పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తుండడమే కాకుండా అడ్డు వచ్చిన వారిపై దాడులకు పాల్పడే స్థాయికి చేరుకున్నట్టు తెలుస్తుంది. మండలంలోని కూచారం గ్రామంలో ఇరువురు మట్టి వ్యాపారులు ఉన్నారు. వారిలో ఒకరికి ఒకరు పిర్యాదులు చేసుకుంటుండడంతో ఇరువురి మధ్య మనస్పర్ధలు పెరిగుతున్నాయి. దాంతో గత రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి అనే వ్యక్తి రాత్రి సమయంలో మట్టి టిప్పర్లను నడుపుతున్నాడని తెలుసుకున్న కావల్‌కార్‌గా చెప్పుకునే వ్యక్తి వాటిని అడ్డుకునేందుకు రాత్రి సమయంలో వెళ్లినట్టు తెలిసింది. దాంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగి కావల్‌కార్ రాజయ్య కొడుకు ఆనంద్‌కు గోవర్ధన్‌రెడ్డికి మధ్య గొడవ జరిగింది. ఆ గొడవలో గోవర్ధన్‌రెడ్డికి గాయం కావడంతో అక్కడే ఉన్న వారి మిత్రులతో కలిసి ఆనంద్ పై దాడిచేయడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి దాంతో అతనిని అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు గ్రామస్థులు తెలిపారు. అతనికి ఇంకా చికిత్స కొనసాగుతున్నట్టు గ్రామస్థులు తెలిపారు. అనంతరం మరో మట్టి వ్యాపారి ఆంజనేయులు అదే సమయంలో అక్కడికి రావడంతో ఇదంతా నీవే చేశావంటూ గోర్ధన్‌రెడ్డికి చెందిన వారు అతనిపై దాడికి పాల్పడినట్టు తెలిపారు. దాంతో ఆంజనేయులు, గోవర్ధన్‌రెడ్డిలు మనోహరాబాద్ పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు. దాంతో మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్‌గౌడ్ బుదవారం గ్రామంలో విచారణ చేసినట్టు తెలిపారు. కాగా మండలంలో అక్రమ మట్టి దందా వ్యాపారులు ఒకరిపై మరొకరు దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. రాత్రి సమయం కావడంతో మద్యం మత్తులో ఉన్న వారు దాడులకు పాల్పడుతున్నారు. గత నెల రోజు క్రితం మనోహరాబాద్ మండల కేంద్రానికి చెందిన వారి కారుపై మరో వర్గం వారు కారులతో కారులకు గుద్దుకుని దాడులు చేసుకోవడంతో పోలీసులకు పిర్యాదులు చేసినా ఇరువురి మధ్య రాజీని కుదిర్చి కేసును బయటకు రాకుండా చేశారు. అలాగే మండలంలోని కొండాపూర్‌లో కూడా పెద్ద ఎత్తున మట్టి దందా కొనసాగుతుండడంతో అక్కడక్క కూడా వర్గాలుగా ఏర్పడి దాడులకు పాల్పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అటు పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్రమ మట్టి దందాపై దృష్టి సారించి దాడులు చేస్తే తప్ప అక్రమ మట్టి దందాను అడ్డుకునే పరిస్థితి లేదని వివిధ గ్రామాల ప్రజలు రైతులు తెలుపుతున్నారు. అక్రమ మట్టి దందా ద్వార ఏర్పడే దాడుల పరంపరను ఆపాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నర్సాపూర్

సీఐటీయూ అనుబంధ సంఘం ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా ముద్రించిన 2025 క్యాలెండర్, డైరీని బుధవారం విద్యుత్ ఏడి రమణారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, జేఏసీ చైర్మన్ ఆర్ రాములు, డివిజన్ అధ్యక్షులు బి మల్లేశం, జాయింట్ సెక్రెటరీ సిహెచ్ సురేష్, కమిటీ మెంబర్ నరేష్, మల్లేశం తదితరులు ఉన్నారు.

ఫోన్ పోయిన వెంటనే ఫిర్యాదు చేయాలి

- ఎస్సై శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-పాపన్నపేట

ఎక్కడైనా సెల్ ఫోన్ పోయినా, చోరీకి గురైనా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తక్షణం ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఏడుగురు బాధితులకు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు. బుధవారం బాధితులకు పోలీస్ స్టేషన్లో ఏడు సెల్ ఫోన్లు అందజేశారు. సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు. ఫోన్ పోయినా వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని సూచించారు. కానిస్టేబుళ్లు దుర్గాప్రసాద్, ప్రవీణ్, కిషన్, తదితరులున్నారు.

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ- నిజాంపేట

మండల పరిధిలోనిచల్మెడ గ్రామానికి చెందిన సంగోళ్ల వినోద (32) గత రెండు నెలల నుంచి కడుపు నొప్పితో బాధపడుతున్నది. కడుపు నొప్పిని భరించలేక ఈ నెల 11వ తేది రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటిలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి ఒక కొడుకు , ఒక కూతురు ఉన్నారు. వినోద అత్త రాజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ప్రమాదవశాత్తు చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రమాదవశాత్తు చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాజ్ పేటలో బుధవారం చోటు చేసుకుంది.హవేలి ఘనపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజి పేట్ గ్రామానికి చెందిన బత్తుల లక్ష్మయ్య(60) మృతి చెందాడు. చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 10న లక్ష్మయ్య కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు వెళ్లారు. లక్ష్మయ్య గ్రామ శివారులో ఉన్న గంగమ్మ వాగులో చేపలు పట్టేందుకు వెళ్ళాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగి లక్ష్మయ్య మృతి చెందాడు. బుధవారం వాగులో శవం పైకి తేలడంతో గమనించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

అనుమానదాస్పదంగా వివాహిత మృతి



నవతెలంగాణ-శివ్వంపేట : అనుమానదాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీర్తి యాదగిరి, బీర్తి నవనీత (35) దంపతులు. కాగా వీరికి ముగ్గురు మగ సంతానం ఉన్నారు. యాదగిరి మేస్త్రీ పనులు చేస్తుండగా, భార్య నవనీత వ్యవసాయ కూలీ పనులకు వెళ్ళేది. గతంలో నవనీతతో ఆమె భర్త యాదగిరి, అత్త మానెమ్మ తరచూ గొడవ పడుతూ ఆమెను చిత్రహింసలు పెడుతూ దాడి చేసే వారని గ్రామస్తులు తెలిపారు. అత్త, భర్త కొట్టడం వల్లనే తమ కూతురు నవనీత చనిపోయిందని అనుమానం వ్యక్తం చేస్తూ నవనీత బంధువులు యాదగిరి, మణెమ్మపై దాడి చేసినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మధుకర్ రెడ్డి తన సిబ్బందితో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని గొడవను సద్దుమనిపించి, కుటుంబ సభ్యులతో పిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి శవాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. నవనీత మృతిపై గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. తల్లి మృతితో ముగ్గురు చిన్న పిల్లల బ్రతుకులు ఆగమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పట్టభద్రుల సన్నాహక సమావేశం

నవతెలంగాణ-వెల్దుర్తి : మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో బిజెపి పట్టభద్రుల సన్నాహక సమావేశాన్ని బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు పడిగే దాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వాల్దాప మల్లేష్ జిల్లా ఉపాధ్యక్షు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడారు. బిజెపి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ మల్లేష్ బిజెపి మాజీ మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్ చెంది నర్సింలు విక్రమ్ నవీన్ గోనేష్ తోపాటు మరికొంతమంది ఉన్నారు.

కొమురయ్యను గెలిపించుకుందాం..

నవతెలంగాణ-తూప్రాన్ : విద్యారంగంలో మార్పు కోసం జరగబోయే టీచర్స్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని మల్కా కొమురయ్య కోరారు. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి సభ్యులు బండారు దుర్గారాజ్ యాదవ్, గజ్వేల్ అసెంబ్లీ ఇంచార్జ్ సాయిబాబా, మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, వెంకట్ గౌడ్, నరేష్ గౌడ్, నరేందర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

సర్వోత్తమ్ రావు దశదిన కర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్ : హవేలీ ఘనపూర్ మండలం సర్దన గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ రాజేశ్వరరావు తండ్రి సర్వోత్తమ్ రావు ఇటీవల మృతి చెందాడు. బుధవారం మండల పరిధిలోని సర్దన గ్రామంలో సర్వోత్తమ్ రావు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యం.దేవేందర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు యం.లావణ్యరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు. సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాధాకృష్ణ యాదవ్, నాయకులు సతీష్ రావు, సత్యవర్ధన్ రావు, మ్యాకల సాయిలు, రామచంద్ర రెడ్డి, నరేందర్ రెడ్డి, సాప సాయిలు, వినయ్,రంజిత్,లడ్డు నాయక్ తదితరులు, పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే డంపింగ్ యార్డ్ మంజూరైంది

- తప్పుడు ప్రచారం చేయడం ప్రతిపక్షాలకు తగదు
- రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్‌రాద్దాంతం
- డంపింగ్ యార్డ్ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తాం
- జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని ప్యారానగర్ వద్ద ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మంజూరు అయిందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డంపింగ్ యార్డ్ విషయంలో బిఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. డంపింగ్ యార్డ్‌పై బిఆర్ఎస్ పార్టీ రాద్ధాంతం చేస్తూ రాజకీయ లబ్ది కోసమే ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. అంతేగాక డంపింగ్ యార్డ్ విషయంలో బిఆర్ఎస్ పార్టీ గ్లోబల్ ప్రచారం చేస్తుండడం సరికాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అప్పటి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న మాజీ మంత్రి కేటీఆర్ సంగారెడ్డి జిల్లా లకడారంలో, మెదక్ జిల్లా నర్సాపూర్ అడవిలోని ప్యారా నగర వద్ద డంపింగ్ యార్డ్ నిర్మాణాలకు భూమిని కేటాయించామని అప్పట్లో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. డంపింగ్ యార్డ్‌కు బీజం వేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని దుయ్యబట్టారు. డంపింగ్ యార్డ్ విషయములో వివిధ శాఖల మంత్రులను, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిశామని, త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్తామన్నారు. అవసరమైతే డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ బీసీ కులగణన తప్పుడు తడకగా ఉన్నదని అనడంలో వాస్తవం లేదన్నారు. బిసి కుల గణన శాస్త్రీయంగానే జరిగిందన్నారు . ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలపై విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని గుర్తు చేశారు, కాంగ్రెస్ పార్టీ ప్రజల అభిప్రాయ మేరకే డంపింగ్ యార్డ్‌కు పూర్తిగా మద్దతిచ్చి ప్రజల అభిష్టానుసారంగా కృషి చేస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రాల మల్లేశం, ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నాయకులు శ్రావణ్ కుమార్, ఎద్దు మల్లేష్ యాదవ్, దొంతి రవి, సురేష్ నాయక్, శ్రీశైలం యాదవ్, రాధాకృష్ణ గౌడ్, గుర్రాల అశోక్, శ్రీనివాస్ గుప్తా, రషీద్, అజ్మత్, అల్తాఫ్, రిజ్వాన్, నరేందర్ రెడ్డి, లలిత నర్సింగ్, మేఘమాల, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమర్ధవంతంగా ఎన్నికలు నిర్వహించాలి

- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.



నవతెలంగాణ-మెదక్

సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణను సమర్ధవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రిటర్నిం గ్, సహాయ రిటర్నింగ్, అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, డిఎల్ పి ఓ ల, అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మాని కి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా హాజరై అధికా రులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని 492 గ్రామ పంచాయతీల్లో 190 ఎంపీటీసీ స్థానాలు, 21 జెడ్పీ టీసీ స్థానాలకు, ఎం.పీ.పి-21, సర్పంచ్ స్థానాలు-492, వార్డు సభ్యులు-4220 ఎన్నికలు నిర్వహించడానికి ముందస్తు గానే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసుకో వాలన్నారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావు లేకుండా ముందుకు సాగాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేసి మండల పరిషత్ కార్యాలయాల్లో నామినేషన్ల ప్రక్రియను చేపట్టాల్సి వస్తుందని తెలిపారు. తదుపరి అన్ని రకాల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. బ్యాలెట్ పేపర్‌ను అభ్యర్థుల పేర్లపై తెలుగు అక్షర మాల క్రమ పద్ధతిలో ముద్రించాల్సి ఉంటుందని వివరించారు. నోటి ఫికేషన్ జారీ అయినప్పటి నుంచి ప్రతిరోజూ రిపోర్టును అందించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డీఆర్‌డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంపీడీఓలు, ఎంపీ ఓలు, డిఎల్‌పిఓలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులు విక్రయించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగపూర్, ఫరీద్ పూర్, హవేలీ ఘనపూర్ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాలలో స్టాక్ బోర్డును పెట్టాలని, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్స్ సరిగ్గా మెయింటైన్ చేయాలని, ఈపాస్ మెషిన్‌లో ఎరువులు అమ్మిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రైతులకు నాణ్యమైన పురుగు మందులు ఎరువులను అమ్మాలని సంబంధిత డీలర్లను ఆదేశించారు. మండలంలో యూరియా కొరత రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బాల్ రెడ్డి, ఫరీద్ పూర్ సొసైటీ చైర్మన్ బ్రహ్మం, సీఈవో , డీలర్ లు, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని జయప్రదం చేయండి



నవతెలంగాణ-శివ్వంపేట

గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను మండలంలోని గిరిజన సోదరులంతా జయప్రదం చేయాలని బంజారా నాయకులు బానోత్ విజయ్ సింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విజయ్ సింగ్ మాట్లాడుతూ ఈ నెల 15న మండల కేంద్రమైన శివ్వంపేట మార్కెట్ ముందు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను మరింత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 15న ఉదయం ప్రతి గిరిజన తండాలో సేవాలాల్ జయంతి వేడుకలను బంజారా సోదరులు ఘనంగా నిర్వహించనున్నారు. భోగ్ బండార్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి తండా నుంచి సేవాలాల్ మహారాజ్ ర్యాలీగా అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 10 గంటల వరకు శివ్వంపేట మండల కేంద్రానికి చేరుకోవాలన్నారు. అన్ని గ్రామాలు, గిరిజన తాండల నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి శివ్వంపేటలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించిన అనంతరం ఇక్కడి నుంచి సేవాలాల్ మహారాజ్ భారీ బైక్ ర్యాలీతో నర్సాపూర్ పట్టణానికి బయలుదేరడం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన పుత్రులలో ఎవరైన ఉద్యోగ బాధ్యతలు కలిగి ఉంటే సేవాలాల్ జయంతి రోజున సెలవు తీసుకుని పుణ్య కార్యమైన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొనాలని కోరారు. మండలంలోని అన్ని గిరిజన తాండల నాయకులు, గిరిజన సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతకు డిజిటల్ తరగతులు



నవతెలంగాణ-చిలిపిచేడ్

కార్పొరేట్ సంస్థలకు దీటుగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని ఎంఈఓ విట్టల్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిలిపిచెడ్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఐ ఎఫ్ పి (ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్) కార్యక్రమంలో భాగంగా డిజిటల్ తరగతులపై అవగాహన కల్పించారు. ఈ పాఠ్యాంశాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఎంఎస్ మొబైల్ యాప్ ద్వారా విద్యార్థులకు తరగతి గదుల్లో డిజిటల్ పాఠ్యాంశాలను బోధిస్తామని వారు తెలిపారు. దీంతో విద్యార్థులు పాఠ్యాంశాలు వినడంతో పాటు దానికి తగిన విధంగా చూడడంతో విషయపరిజ్ఞానం పెరుగుతుందని వారు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు సోమకృష్ణ, ఆర్ పిలు అజయ్, శశిధర్, శేఖర్, మంజుల, ప్రభాకర్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం



నవతెలంగాణ-నర్సాపూర్/వెల్దుర్తి

నవతెలంగాణ-వెల్దుర్తి

వెల్దుర్తి మండలానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం నర్సాపూర్ నియోజకవర్గ క్యాంప్ ఆఫీసులో ఆవుల రాజిరెడ్డి అందజేశారు. మండల పరిధిలోని ఎద్దులపల్లి గ్రామానికి చెందిన అర్తుల నర్సింలుకు రూ.33 వేలు, జయమ్మకు రూ.27,500లు, మానేపల్లి గ్రామానికి చెందిన గొల్ల అశోక్‌కు రూ.60 వేలు, చేరిలా గ్రామానికి చెందిన చెంది పర్వతాలుకు రూ.28, 500లు, దామరంచ గ్రామానికి చెందిన రాములుకు రూ. 60 వేల చెక్కులను వారి వారి బంధువులకు అందజేశారు. ఆపదలో ఉన్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నాయకుడు నరేందర్ రెడ్డి, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, అందుగులపల్లి శ్రీనివాస్, ఏదుళ్ళపల్లి దుర్గా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నుంచి మినహాయింపు ఇవ్వాలి



నవతెలంగాణ-మెదక్

ఫిబ్రవరి, మార్చి నెలలో జరుగనున్న గ్రామపంచాయతీ, ఎంపీటీసీ , జడ్పిటిసి ఎన్నికలలో స్టెజ్ -2 అధికారులుగా మహిళలకు మినహాయింపు ఇవ్వాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్ కోరారు. ఈ మేరకు బుధవారం డీఈఓ రాధాకిషన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా 1 సంవత్సరం చంటి పిల్లల తల్లులకు, పీహెచ్‌సీ వారికి, దీర్ఘకాలిక వ్యాధి తో బాధపడేవారికి, 6 నెలల లోపు ఉద్యోగ విరమణ పొందే వారికి ఎన్నికల విధుల నుంచి మినహా యింపు ఇవ్వాలని రాజగోపాల్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన బగలాముఖీ శక్తిపీఠం



నవతెలంగాణ - శివ్వంపేట:

శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో మాఘ పౌర్ణిమ పర్వదినం సందర్భంగా బుధవారం అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, మహాపూజలు నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన అమ్మవారి భక్తులతో శక్తిపీఠం కిటకిట లాడింది. బ్రహ్మర్షి వెంకటేశ్వర శర్మ చేతులమీదుగా బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వ హించి హావన బస్వంతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

శివకుమార్ గౌడ్ దంపతుల అన్నదాన కార్యక్రమం..

గూడూరు గ్రామానికి చెందిన శ్రీగురుపీఠం ఫౌండర్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది, బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతులు స్వంతంగా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. మాఘ పౌర్ణిమ పర్వదినం సందర్భంగా శ్రీబగలాముఖీ అమ్మవారి దర్శనభాగ్యం కోసం విచ్చేసిన భక్తులందరికి తన తల్లిదండ్రులు స్వర్గీయ జిన్నారం పెద్దగోని లింగయ్య గౌడ్, అంజమ్మ స్మారకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధికార సభ్యులు సూర్యంకుమార్ గౌడ్, కొండల్, పోచగౌడ్, లక్ష్మీనర్సయ్య, అర్జున్, సత్యనారాయణ గౌడ్, కుమ్మరి శ్రీకాంత్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలల్లో పూజలు చేసిన కత్తి కార్తిక గౌడ్

నవతెలంగాణ- చేగుంట : కర్నాల్ పల్లి గ్రామంలో సాయిబాబా దేవాలయ 14వ వార్షికోత్సవ సందర్భంగా ఈ మహెూ త్సవంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ పాల్గొని షిర్డీ సాయిబాబా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మాధవానంద స్వామి ప్రవచనాల్లో పాల్గొని, వారి ఆశీర్వాదాలు పొందారు. వారు మాట్లాడుతూ శిరిడి సాయిబాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు, ఆయురారోగ్యాలతో మంచిగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, బాలేశం గౌడ్, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, అనిల్ గౌడ్, వెంకట్ రెడ్డి, రాజు, స్వామి, కామోజీ, అనురాధ, ఆలయ కమిటీ అధ్యక్షులు బచ్చు రమేష్ గుప్త, అశోక్ రెడ్డి, , పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ కత్తి కార్తీక గౌడ్‌ను సన్మానించారు



నిజాంపేట తహశీల్దార్‌తో ముఖాముఖి



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ, తదితర విషయాలపై బుధవారం నిజాంపేట తహసిల్దార్‌తో 'నవ తెలంగాణ' ముఖాముఖి నిర్వహించింది.

నవతెలంగాణ: ప్రజా పాలనలో భాగంగా మండలానికి కొత్తగా వచ్చిన రేషన్ దరఖాస్తులు ఎన్ని?

తహసిల్దార్ సురేష్ కుమార్ : మండలంలో ప్రజా పాలనలో వచ్చిన మొత్తం రేషన్ కార్డుల కోసం 1966 దరఖాస్తులు వచ్చాయి.

నవతెలంగాణ: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు ఎన్ని, అవి ఎంత వరకు పరిష్కారానికి నోచుకున్నాయి?

తహసిల్దార్ :ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులలలో చిన్నచిన్న సమస్యలు ఉంటే ఇక్కడనే పరిష్కారం అవుతున్నాయి. భూ సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుంది.

నవతెలంగాణ: కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ ఎలా జరుగుతున్నాయి?

తహసిల్దార్ : కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీకి సంబంధించి మండలంలో ఏమి పెండింగ్‌లో లేవు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరగదు. దరఖాస్తులు కూడా తీసుకోబడవు.

నవతెలంగాణ : నందగోకుల్ గ్రామానికి గ్రామసభలో కొత్త రేషన్ కార్డుల ప్రొసిడింగ్లు ఎన్ని ఇచ్చినారు?

తహసిల్దార్ : నందగోకుల్ గ్రామసభలో గ్రామానికి కొత్త రేషన్ కార్డుల ప్రొసీడింగులు 28 మంజూరు అయినాయి. మంజూరైన వారికి ప్రొసిడింగ్‌లను ఇవ్వడం జరిగింది.

నవతెలంగాణ : తహసిల్దార్ కార్యాలయంలో సరిపోయేటంత సిబ్బంది ఉన్నారా?

తహసిల్దార్: కార్యాలయంలో సిబ్బంది సంతృప్తికరంగానే ఉన్నది.

ఉద్యోగుల భవిత కార్పొరేట్లకు తాకట్టు

- టీఎస్సీపీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరాకుల శ్రీనివాస్
- యూపీఎస్ రద్దుకై యుద్ధభేరిని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-దుబ్బాక

ఉద్యోగుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు తాకట్టు పెడుతుందని, దీంతో ఉద్యోగుల జీవితాలు దుర్భరంగా అవుతాయని తెలంగాణ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ (టీఎస్సీపీఎస్ఈయూ) యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురాకుల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయబోతున్న 'ఏకీకృత పెన్షన్ పథకం' (యూపీఎస్)ను వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. యూపీఎస్‌కు వ్యతిరేకంగా మార్చి 2న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు ధర్నాచౌక్ వద్ద నిర్వహించనున్న యుద్ధభేరిని జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం దుబ్బాక మండలంలోని పెద్దగుండవెల్లి, అక్బర్ పేట భూంపల్లి మండలంలోని భూంపల్లి కాంప్లెక్స్ సమావేశాల్లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. టీఎస్సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షులు దేవరాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లికార్జున్, పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంట వివరాలను నమోదు చేయించుకోవాలి

- ఏఓ ప్రవీణ్



నవతెలంగాణ-దుబ్బాక

రైతులు తమ పొలాల్లో ఏ ఏ రకం పంటను ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. నీటి వనరులు ఉన్నాయా.. లేవా..? బీడు భూమి.. సర్వే నంబర్ల వారిగా పంటల వివరాలను ఏఈఓ ల వద్ద తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఏవో) ఎం.ప్రవీణ్ కుమార్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే (డీసీఎస్)లో భాగంగా బుధవారం దుబ్బాక మండలం చీకోడు, అచ్చుమాయిపల్లి, గంభీర్ పూర్ గ్రామాల్లో పంటల ఫొటోలు, వివరాలను నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, బ్యాంకు లోన్లు పొందడం పంటల అమ్మకానికి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతి రైతు తమ భూములు, పంటల వివరాలను తెలుపాలని సూచించారు. నేటి వరకు 600 ఎకరాల వివరాలను లొకేషన్ ఆధారంగా డీసీఎస్ యాప్‌లో నమోదు చేశామన్నారు.ఈ సర్వేలో ఏఈవోలు సురేందర్, సంతోష్, పలువురు రైతులున్నారు.

మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్‌గా శ్రీకాంత్




నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్‌గా రేబర్తి గ్రామానికి చెందిన ఎర్ర బచ్చల శ్రీకాంత్‌ను నియమించినట్లు జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మద్దూరు మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించినందుకు కాంగ్రెస్ జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు మేక మల్లేశం, చేర్యాల మార్కెట్ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, జనగామ సోషల్ మీడియా ఇంచార్జ్ దాసరి క్రాంతి, లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గ్రాడ్యుయేట్స్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేస్తా..

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మహమ్మద్ ముస్తాక్ అలీ



నవతెలంగాణ-సిద్దిపేట

నిరుద్యోగులకు అండగా ఉంటానని, గ్రాడ్యుయేట్స్ వెల్ఫేర్ ఫండ్‌ను అధిక నిధులతో ఏర్పాటు చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ ముస్తాక్ అలీ అన్నారు. ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే చిన్న చిన్న కంపెనీలకు ప్రోత్సాహాలు అందించి ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులలో సబ్జెక్టుల వారిగా మేధావులను గుర్తించి ప్రభుత్వ కోచింగ్ సెంటర్లలో వారికి అవకాశం కలిపిస్తానని అన్నారు. ప్రభుత్వం నుంచి నియామకం అయ్యే ఉద్యోగాల్లో ఎలాంటి అవినీతి జరగకుండా చర్యలు చేపడతానన్నారు. ఈనెల 27న జరిగే పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. తాను ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

నాటుసార తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామ శివారు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో ఏడు లీటర్ల నాటు సార తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు చేర్యాల ఎక్సైజ్ ఎస్సై పి సురేష్, జి సువర్ణలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గాగిల్లాపూర్, గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా కొమురవెల్లి, మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా టాటా ఇండికా వీటు కార్లో ఏడు లీటర్ల నాటు సారాను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. నాటు సారా తరలిస్తున్న వ్యక్తుల్లో దూల్మిట్ట మండలం చర్చి తండాకి చెందిన ఓ వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. నాటు సారాను తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా ఎవరైనా నాటుసారా తయారుచేసిన విక్రయించిన సరఫరా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎండి ఫరీద్, కానిస్టేబుల్ రవి,స్వామి, ప్రణీత్, సాయి సంపత్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ సిద్దిపేట మహిళా వింగ్ పట్టణ అధ్యక్షురాలుగా మార్క పద్మ



నవతెలంగాణ- సిద్ధిపేట

కాంగ్రెస్ సిద్ధిపేట పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలుగా మార్క పద్మను నియమిస్తూ, నియామక పత్రాన్ని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజలు హరికృష్ణ, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ముద్దం లక్ష్మిలు అందించారు. పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్‌తో కలిసి బుధవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మహిళలకు సముచిత స్థానం దక్కుతుందని అన్నారు. ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు మహిళలకు అందజేస్తామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మహిళలకు పెద్ద ఎత్తున అవకాశం కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం, సిద్ధిపేట యువజన అసెంబ్లీ అధ్యక్షులు వహాబ్, యువజనపట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, మంద పాండు, అజ్మత్, రజిని, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో ఫ్రీ హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండలం తిమ్మాపూర్‌లో బుధవారం లోహిత్ సాయి హాస్పిటల్స్ సిద్ధిపేట వారిచే ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఆసుపత్రి చైర్మెన్ డాక్టర్ అమిశెట్టి భాస్కర్, మాజీ జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి ఈ హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించగా.. జనరల్ ఫిజీషియన్ గైనిక్, కార్డియాలజీ, ఆర్థో డాక్టర్లు శ్రావ్య, వీరేష్, మణి ప్రసన్న, శివ బృందం కలిసి సుమారు 150 మంది గ్రామస్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ క్యాంపులో మేనేజర్లు తిరుపతిరెడ్డి,చంద్రశేఖర్,రమేష్ బాబు,పీఆర్వో ,సిబ్బంది,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

మొండి బకాయిలపై కఠిన చర్యలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, నల్ల బిలులు, వ్యాపార సముదాయాలపై ఉన్న మొండి బకాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ గోలుకొండ నరసయ్య అన్నారు. బుధవారం వ్యాపారుల లైసెన్సులు పరిశీలన చేశామని అనుమతులు లేని వ్యాపారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్ కొలతల ద్వారా పన్నులు విధిస్తున్నామన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి ప్రజలు కృషి చేయాలన్నారు. ఇంటి పన్నును, నల్ల బిల్లులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో వర్గల్ కమాన్ ఎదురుగా రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం వర్గల్ మండల మక్తల్ గ్రామానికి చెందిన బసవ స్వామి (48) తన బైక్ పై ప్రయాణిస్తూ వెనుక నుండి లారీని ఢీకొట్టినట్టు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మోడల్ స్కూల్లో చేరాలని ఉందా..?

- దరఖాస్తులకు ఈనెల 28 వరకు అవకాశం



నవతెలంగాణ-దుబ్బాక

బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో ఇంగ్లిష్ మీడియంలో బోధన అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం మోడల్ స్కూల్‌లను ఏర్పాటు చేసింది. ఉన్నత సదుపాయాలతో పాటు పలు అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాయి. ఫలితాల్లోనూ ప్రగతి ఉండటంతో కొన్నేళ్లుగా మోడల్ స్కూల్లలో ప్రవేశాలకు డిమాండ్ పెరిగింది. వచ్చే విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో కొత్తగా ప్రవేశాలతో పాటు 7-10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాల కోసం దరఖాస్తుల ప్రక్రియ మొదలైంది.

ఉచిత విద్య.. ఉత్తమ ఫలితాలు..

2013 జూన్‌లో మోడల్ స్కూల్‌లను ప్రభుత్వం ప్రారంభించింది. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా మొత్తం 14 మోడల్ స్కూల్లలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఇంగ్లిష్ మీడియంలో ఉచిత విద్య బోధిస్తున్నారు. మొదట్లో వీటిని ప్రారంభించినప్పుడు వసతుల లేమి ఉండేది. ఈ పరిస్థితి తొందర్లోనే సమసిపోయి కార్పొరేట్ స్థాయి సదుపాయాలు సమకూరను న్నాయి. పదో తరగతితో పాటు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలను సాధించడంలో జిల్లాల వారీగా మిగిలిన ప్రభుత్వ విద్యా లయాలతో పోలిస్తే ఇవి ముందంజలో నిలిచాయి. ఫలితంగా తల్లిదండ్రులు పిల్లలను ఈ మోడల్ స్కూల్ లలో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్లో ఆరో తరగతిలో 100 సీట్లు, 7 ,8 ,9 ,10 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లకు మాత్రమే ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అలాగే ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులకు గాను ప్రతి గ్రూప్‌నకు 40 సీట్ల చొప్పున ఉంటాయి. ఇందులో ఖాళీగా ఉన్న సీట్లకు భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది.

బాలికలకు వసతి...

వాటిల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఏటా చేపట్టే ప్రవేశాలకు డిమాండ్ పెరిగింది. బాలికలకు హాస్టల్ (వసతి సౌకర్యాన్ని) కూడా కల్పిసున్నారు. 9,10 తరగతులతోపాటు ఇంటర్ చదువుతున్న 100 మంది బాలికలకు వసతి అందిస్తున్నారు. వసతిగృహానికి 3 కి.మీల నుంచి ఆపై దూరంగా గల వారికే ఈ అవకాశాన్ని కల్పిస్తున్నారు.

ఫిబ్రవరి 28 తుది గడువు...

ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే ప్రక్రియ జనవరి నెల 6 నుంచి ప్రారంభమైంది. దరఖాస్తుకు తుది గడువు ఫిబ్రవరి 28. హాల్ టికెట్లను ఏప్రిల్ నుంచి విడుదల చేస్తుండగా..ప్రవేశపరీక్ష ఏప్రిల్ 13న నిర్వహిస్తారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి..



పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుల్లో ముందం జలో నిలిచేందుకు మోడల్ స్కూల్లు దోహదపడుతున్నాయి. అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సైన్స్, ఇతర పోటీలతో విద్యార్థుల బంగారు భవితకి సంబం ధించిన అనేక అంశాలను నేర్పిస్తున్నాము. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ఎస్.బుచ్చిబాబు, ప్రిన్సిపల్, మోడల్ స్కూల్ ,లచ్చపేట

గ్రామపంచాయతీ సిబ్బందిపై బీజేపీ కార్యకర్తల దాడి

- ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు
- విచారణ చేపట్టిన గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి



నవతెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ సిబ్బందిపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసిన ఘటన మండల కేంద్రమైన కొండపాకలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కొండపాక గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న గజ్జె నర్సింహులు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పై అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ముందు ఉన్న ఫ్లెక్సీలు తొలగిస్తున్నాడు. బీజేపీ నాయకునికి సంబంధించిన ఫ్లెక్సీలు తొలగించడంతో అదే గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త చెన్న హరికిషన్, శ్రీరామ్ మధు అక్కడికి చేరుకొని మా నాయకుని ఫ్లెక్సీ ఎందుకు తొలగిస్తున్నావంటూ నానా దుర్భాసలాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు. దీంతో దాడికి గురైన బాధితులు వెంటనే వెళ్లి కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్ కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ కొండపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధితుడు, సాక్షులను విచారించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ.. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయాలి





నవతెలంగాణ-చేర్యాల

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 21నుంచి 22 వరకు జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మైసంపల్లి రాహుల్, తాడూరి భరత్ కుమార్ పిలుపుని చ్చారు. మండల కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద బుధవా రం మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహాసభల సందర్భంగా 21న భారీ బహిరంగ సభ ఉంటుందని విద్యా ర్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ మహాస భలో విద్యారంగ సమస్యల పైన చర్చించి భవిష్యత్ కర్తవ్యాల ను తీసుకోబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లెనిన్ రాజ్, భరత్, శివ, సంజు, రమ్య, మానస, శ్రావణి, అఖిల, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సిద్దిపేట జిల్లా 6వ మహాసభలు 2025 ఫిబ్రవరి 21, 22 తేదీల్లో సిద్దిపేట పట్టణంలో జరగనున్నాయి. గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ మాట్లాడుతూ.. అధ్యయనం - పోరాటం అనే ఆచరణాత్మక నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యంతో 1970లో ఏర్పడి నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ దేశంలోనే అగ్రగామి విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు గురుకులాల విద్యార్థులకు మిస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచడంలో ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాలు చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు. హరికృష్ణ, వంశీ ప్రవీణ్, వికాస్, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసా



నవతెలంగాణ-దుబ్బాక/మిరుదొడ్డి

ఆరోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పేద, మధ్య తరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత భరోసాను అందిస్తుందని కాంగ్రెస్ దుబ్బాక బ్లాక్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండలం చిన్ననిజాం పేటకు చెందిన మల్యాల రాజయ్యకు మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు కోనాపురం బాలు యాదవ్, ఏలూరి కమలాకర్, పాతూరి శ్రీనివాస్ గౌడ్,పెర్క మధు, శ్రీధర్, బాల్తె వెంకటేశం పలువురున్నారు.

నిత్య అధ్యయనంతో నూతన ఆవిష్కరణలు చేపట్టాలి

- ఇందూరులో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు
- ఇందూర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి పి రాజు



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

ప్రతి విద్యార్థి నిత్య అధ్యయనంతో నూతన ఆవిష్కరణలు చేపట్టాలని హిందూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విపి రాజు అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ శివారులో ఉన్న ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. వివిధ ఆటలా పోటీల్లో పాల్గొన్న వారందరికీ మెమొంటోళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెనర్జీ, వైస్ ప్రిన్సిపల్, హెచ్ ఓ డి ఆఫ్ సిఎస్సి, సుజిత్ డిప్లమా కోఆర్డినేటర్ శాంతి హెచ్ ఓ ఎస్, ఈ సి ఈ బాబు, హెచ్ఓ ఎస్- ఈ ఈ ఈ ప్రేమ్, హెచ్ ఓ ఎస్- మెకానికల్ సునీత, హెచ్ ఓ ఎస్, సిఎస్సి అస్మా , హెచ్ ఓ ఎస్- హెచ్ అండ్ ఎస్ బొడ్డు రఘు, పిఆర్ఓ నరేష్, మహేష్, సంతోషి, డిప్లమా విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నవతెలంగాణ-నంగునూరు

స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పెట శంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఖాతా, ఘనపూర్, కొండం రాజు పల్లి, గట్ల మల్యాల గ్రామాల కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడా రు. ఎవరికీ టికెట్ ఇచ్చిన కార్యకర్తలు అందరు సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ వారిని భారీ మెజార్టీతో గెలిపిం చుకోవాలని దిశగా నిర్దేశం చేశారు. అనంతరం గట్ల మల్యాల, నూతన గ్రామ పంచాయతీ సంతోష్ నగర్ గ్రామా ల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గట్ల మల్యాల గ్రామ శాఖ అధ్యక్షులు గా మోటం మల్లేశ్ గౌడ్, ఉపాధ్య క్షులు గా ఎర్ర రమేష్, సంతోష్ నగర్ గ్రామ అధ్యక్షులు గా దండ్ల కొంరెల్లి, ఉపాధ్యక్షులుగా దండ్ల సంపత్ లను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు అచ్చిన సత్తయ్య ఉపాధ్యక్షులు గాండ్ల రమేశ్, యువ జన కాంగ్రెస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



బీసీ బహుజన అభ్యర్థి మల్కా కొమురయ్యను గెలిపించుకుందాం

- బీసీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు



నవతెలంగాణ-సిద్దిపేట

బీసీ బహుజన అభ్యర్థి మల్క కొమురయ్యను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించుకుందామని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మల్క కొమురయ్య గెలిస్తే ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు పరిచేలా కృషి చేస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. చట్ట సభల్లో బీసీ లకు అవకాశం అరుదుగా వస్తుందని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఈ అవకాశం వచ్చిందని అన్నారు. ఉపాధ్యాయులు అందరు తమ మొదటి ప్రాధాన్యత ఓటును మల్క కొమురయ్యకు వేసి గెలిపించాలన్నారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ తమ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. ఈ సమావేశాల్లో టీఆర్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు నగేష్ యాదవ్, ప్రవేటు టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్, బీసీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

మిగిలిపోయిన భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్రంలో మిగిలిపోయిన భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతికృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని కడవేర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఇటీవల నిర్వహించిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర శాఖ ఎన్నికల్లో చేర్యాల ప్రాంతానికి చెందిన గుళ్ళపల్లి తిరుమల కాంతి కృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఘనంగా సనా నించారు. అనంతరం కాంతికృష్ణ మా ట్లా డుతూ తమ సంఘం కృషి వల్ల రాష్ట్రంలోని 8632 మంది భాషా పండితులకు పదోన్న తులు లభించా యని,మరి కొంతమంది పదోన్నతి అందక మిగిలిపోయారని వారికి కూడా పదోన్నతులు అందించే వరకు విశ్రమించమని తెలిపారు. ప్రభుత్వం ఆలోచించి వారికి పదోన్నతి కల్పించి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలం గాణ జిల్లా సహాయ కార్యదర్శి కనక లింగం, చేర్యాల ప్రాంత కన్వీనర్ ఆముదాల నవీన్, రామ చం ద్రమూర్తి, శ్రీనివాస్, రాజిరెడ్డి, కవిత, శారద, రఘుపతి ,ఉప్పలయ్య తదితర భాషాపండితులు పాల్గొన్నారు.



ఘనంగా కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో బుధవారం పద్మావతి గోదా సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. వెంకటేశ్వర స్వామి దయతో ఆయన చల్లని చూపుతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం వంగ రాజేశ్వర్ రెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, తాజా, మాజీ సర్పంచ్ ఆరగొండ వెంకటేశం, ప్రభాకర్ రెడ్డి, మల్లమారి రాజు, పెద్ది శ్రీకాంత్, రాధారం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం





నవతెలంగాణ-రాయపోల్

రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకులు ఇద్దరు ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబానికి అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెంది న మల్లయ్య మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడవద్దు అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య యాదవ్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, రాయపోల్ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని, పార్టీ తరపున బాధిత కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకునేలా కృషి చేస్తానని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. అక్బర్ పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేటలో ప్రమాదవశాత్తు మరణించిన కాంగ్రెస్ కార్యకర్త చాకలి యాదగిరి కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కమలాకర్, మాజీ సర్పంచ్ శంకర్ పలువురున్నారు.

టీచర్లుగా అలరించిన విద్యార్థులు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని ఎంపీపీఎస్ నెంబర్-1 స్కూల్లో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు టీచర్లుగా మారారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ హెచ్ఎం కే.సక్కుబాయి అభినందించారు. ఉపాధ్యాయులు స్వామయ్య, పద్మ, నరసింహారెడ్డి, జ్యోతి, శ్రీలత పలువురున్నారు.

నవతెలంగాణ-రాయపోల్

విద్యార్థులు స్వీయ అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యతను సాధిస్తారని ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి మిగతా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని దొడ్డపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి విద్యాబోధనలను తోటి విద్యార్థులకు అందజేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈఓ బి. లిఖిత్ కుమార్, ఎంఈఓ బి.అక్షిత, ప్రధానోపాధ్యాయులు కే. అఖిల, పియిటి ఐ. ప్రశాంత్ కుమార్ ఒకరోజు విధులు నిర్వహించారు.మిగత ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వృతి బాధ్యతలను తోటి విద్యార్థులకు విద్యాబోధన అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు శిరీష , సిఆర్పిలు యాదగిరి, స్వామి గౌడ్ పాల్గొన్నారు.



అత్యాచారానికి ప్రయత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్



నవతెలంగాణ-కొమురవెల్లి

దళిత మహిళపై అత్యాచారానికి ప్రయత్నించిన వ్యక్తిపై కఠిన చర్య లు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బాలకిషన్ మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన ఎస్సీ దళిత మహిళపై 8న మధ్యాహ్నం 12 గంటలకు పొలం దగ్గరకు వెళ్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన వ్యక్తి మార్గమధ్యంలో అడ్డగించి అత్యాచారానికి పాల్పడే ప్రయత్నం చేశాడని దీంతో సదరు మహిళకు తీవ్ర గాయాలయ్యాయనీ వెంటనే అతనిపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకారదర్శి కర్రోలఎల్లయ్య, జిల్లానాయకులు తాడూరు మల్లేశం, ఏలిషన్, తదితరులు పాల్గొన్నారు.


కాలు జారి చెరువులో మునిగి మృతి చెందిన చిన్నారి




నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణానికి చెందిన చిన్నారి అహ్మద్ జుబీరియా అకస్మాత్తుగా కాలుజారి పెద్ద చెరువు నీటిలో మునిగి మృతి చెందినట్లు ఎస్ఐ జి.శివానందం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ పట్టణానికి చెందిన మహమ్మద్ పర్వీ,చాంద్ పాషా దంపతులకు ఒక బాబు, ఒక కూతురు ఉన్నారు. బుధవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో పెద్ద చెరువులోకి బట్టలు ఉతకడానికి తన అత్తగారైన మహమ్మద్ సలీమాతో కలిసి భార్యాభర్తలు పర్వీ, మహమ్మద్ చాంద్ పాషలు చెరువు వద్దకు వెళ్లారు. బట్టలు ఉతుకుతుండగా అకస్మాత్తుగా చిన్నారి జుబీరియా కాలుజారి జారిపోయి చెరువులు నీటిలో మునిగిపోయినది. అనంతరం తండ్రి, ఇతరులు కలిసి చిన్నారిని చెరువు నీటిలో నుంచి రక్షించి తూప్రాన్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తీసుకురావడానికి ముందే చిన్నారి జుబీరియా చనిపోయినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.శివానందం తెలిపారు.

కంది రైతుల కష్టాలు.. పట్టించుకోని అధికారులు..



- ఆన్ లైన్ లేక కొనుగోళ్ళ నిలిపివేత
- తక్కువ ధరలకు కందుల అమ్మకాలు



కంది రైతులు పంట పండించి, దాన్ని అమ్మి పండించటానికి పెట్టుబడికి తీసుకవచ్చిన అప్పు కట్టుకుందామంటే.. పంటను అమ్ముకొవాటానికి నానా తిప్పలు పడుతున్నారు రైతులు. సీసీఐ కేంద్రాల దగ్గరకు పంటను తీసుకవెళ్తే అక్కడ అధికారులు ఒక్కరు ఒక్కో విధంగా సమాధానాలు చెప్తూ కంది కొనుగోలు చేయకుండా అనేక ఇంబ్బందులకు గురి చేస్తున్నారని రైతుల ఆవేదన. మద్దతు ధర లభించక, కొనుగోలు కేంద్రం ప్రారంభించి రోజులు గడిచిన దాని నిర్వహణ సరిగ్గా లేక హుస్నాబాద్‌లోని రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల నిర్లక్షమా..అవగాహన లోపమా..అనే విధంగా పట్టణంలో చర్చించుకోంటున్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఆరుగాలం కష్టపడి సాగు చేసి పండించిన కందులను అమ్ముకోలేక కంది రైతులు కష్టాలు ఏదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కంది రైతులకు రూ .7550 మద్దతు ధర కల్పించాలని కందుల కొనుగోలు కేంద్రాన్ని హుస్నాబాద్ మార్కెట్ ప్రారంభించినప్పటికీ హుస్నాబాద్‌లో మాత్రం కంది రైతులకు లాభం చేకూర్చడం లేదు. వ్యవసాయ శాఖ అధికారులు పంటల సాగులో ఆన్ లైన్ నమోద్ చేయక కొను గోళ్లలో తిప్పలు తప్పడం లేదు. అధికారులు పంట నమోదు చేసుకోవా లని రైతులకు అవగాహన కల్పించకపోవడంతో రైతులు నమోదు చేసుకోలేక పోయారు. హుస్నాబాద్ డివిజన్‌లో 906 ఎకరాల్లో కందిపంట సాగు చేశారు. హుస్నాబాద్‌లో 103 ఎకరాలు, కోహెడ 205, అక్కన్నపేట 352, బెజ్జంకి 246 సాగు చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు పంటల సాగు వివరాలు సేకరించారు తప్ప ఆన్లైన్ నమోదులో నిర్లక్ష్యం వహించారు. దీంతో కళ్ళు రైతులు అందులో అమ్ముకునేందుకు అధికారుల చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో హుస్నాబాద్ డివిజన్ రైతులు మార్కెట్లో కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపకుండా, బహిరంగం లోని అమ్మకాలు చేసుకున్నారు. దీంతో కంది రైతులకు మద్దతు ధర లభించక తీవ్ర నష్టం వాటిల్లుతుంది. హుస్నాబాద్, అక్కన్నపేట, చిగురుమామిడి బిమదేవరపల్లి మండలాల్లో కేవలం 50 మంది రైతులు కందులను అమ్ముకునేందుకు పేర్లను కార్యాలయంలో అందించారు. పంటను అమ్ముకునేందుకు 20 రోజులుగా ఎదురుచూస్తున్న రైతుల పేర్లు నమోదు కాకపోవడం ఆందోళన చెందుతు న్నారు. కంది రైతులు వ్యవసాయ అధికారుల దగ్గరికి వెళ్తే ఒకరిపై ఒకరు చెప్పుకొంటూ నమోదు చేయలేదని ఆరోపణలు ఉన్నాయి. దీంతో రైతులు తమ పంటను అమ్ముకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఆన్లైన్లో పేరు ఉంటేనే కొనుగోలు చేస్తామంటే రైతులు అని తిరుగుతున్నారు. కందులను వ్యవసాయ భావుల వద్ద కల్లాలలో పెట్టుకుంటే దొంగల భయంతో ఆందోళన చెందుతున్నారు. అమ్ముకుందామంటే మార్కెట్లో కొనుగోలు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. తెచ్చిన అప్పులకు డబ్బులు కట్టలేక బాధపడు తున్నారు. కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించి 20 రోజులు గడిచిన కేవలం 19 మంది రైతుల వద్ద 144 క్వింటాల్లు మాత్రమే కొనుగోలు చేశారు.



కందులను పరిశీలిస్తున్నా అధికారులు

అధికారుల పట్టించుకోవడం లేదు

కందులను అమ్ముకునేందుకు అధికారుల చుట్టూ తిరిగిన కందుల కొనుగోలు చేయడం లేదు. ఆన్ లైన్‌లో పేరు లేదని తిప్పలు పెడుతున్నారు. అప్పులు తెచ్చిన కడా కట్టుకుందమంటే కందులు కొనడం లేదు. బావుల వద్దనే ధాన్యం నిల్వ ఉంచాం. ఇప్పటికైన అధికారులు కందులను కొనుగోలు చేయాలి.

-గీకురు సమ్మయ్య, రైతు

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

కందుల కొనుగోలులో కొన్ని ఇబ్బందులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని డివిజన్ అధికారి దృష్టికి తీసుకెళ్లాం. కొనుగోలులో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తా. రైతులు కందులను మార్కెట్ కు తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధరతో కందులను అమ్ముకోవాలి.

-మార్కెట్ చైర్మెన్ తిరుపతి రెడ్డి ,వైస్ చైర్మెన్ బంక చందు

అనుమతులు రావాలి

రైతుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేశాం. కమిషనర్ నుంచి మూడు రోజుల్లో అనుమతులు వస్తాయి. కందుల కొనుగోలు కోసం రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తాం. రైతులు ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకోలేదు అందుకే ఇబ్బందులు అయ్యాయి. కందుల కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నా

-హుస్నాబాద్ ఏడిఏ శనివాస్

పక్షవాతంతో మంచాన పడిన నర్సింలుకు పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన కటిక నర్సింలు గత కొన్ని రోజులుగా పక్షవాతంతో భాధ పడుతున్నాడు. బుధవారం మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్ పిలుపుమేరకు బాధిత కుటుంబానికి రూ.15వేల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన మర్కుక్ మండల బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు మర్కుక్ మాజీ ఎంపీపీ పాండుగౌడ్ , మాజీ జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, మండల బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డిలు అందజేశారు. వారితోపాటు మాజీ సర్పంచ్ గాయత్రి బాల నర్సయ్య , ఉపసర్పంచ్ ఆంజనేయులు , మాజీ గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, తదితరులున్నారు.

ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గొడవలకు దిగవద్దు

-చేర్యాల ఎస్ఐ పీ. నీరేశ్



నవతెలంగాణ-చేర్యాల

ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గొడవలకు దిగవద్దని చేర్యాల ఎస్ఐ పీ. నీరేశ్ అన్నారు. చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చుంచన కోట గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించిన, అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ మానస రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం



నవతెలంగాణ-మద్దూరు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి ముస్త్యాల బాల్ నరసయ్యలు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గాగిల్లాపూర్, వంగపల్లి, వల్లంపట్ల, గ్రామాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ముస్త్యాల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దూల్మిట్ట మండలంలోని కూటిగల్, బైరాన్ పల్లి, గ్రామాలలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు మంద యాదగిరి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి



ఫైల్

నవతెలంగాణ-వర్గల్

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని మీనజీపేట్ గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మీనజీపేట్ గ్రామానికి చెందిన దుండిగళ్ల లక్ష్మీ నర్సయ్య (61) వారి ఇంటి వద్ద ప్రమాదవశాత్తు కాలు జారీ బావిలో పడి మృతి చెందిందారు. మృతుడి కుమారుడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

ఎన్ఎంఎంఎస్‌కు నలుగురు విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-నంగునూరు

ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్)కు నంగునూరు ఉన్నత పాఠశాల నుంచి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు వి.అలేఖ్య, సి.హెచ్. వైష్ణవి, పి భరత్, వి కార్తిక్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ తెలిపారు. బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించి మిఠాయిలు తినిపించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..ఈ స్కాలర్ షిప్‌నకు ఎంపికైన విద్యార్థులకి 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఏడాదికి రూ.12 వేల చొప్పున స్కాలర్ షిప్ అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల ఎంపికకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం బురుగుపల్లి గ్రామంలో సమ్మక్క, సారలమ్మ పండుగ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ హయంలో దేవాలయాల అభివృద్ధి సమృద్ధిగా జరిగిందని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు. బూరుగుపల్లి గ్రామస్తులు సమ్మక్క సారలమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, మైనార్టీ నాయకులు విరాసత్ అలీ పాల్గొన్నారు.

రైతాంగానికి తపాస్ పల్లి నీటిని విడుదల చేయాలి

-ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఊరుకునేది లేదు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ప్రాంత ప్రజల కోసం నిర్మించిన తపాస్ పల్లి రిజర్వాయర్ నీటిని, ఈ ప్రాంత చెరువులు, కుంటలు నింపాలని జేఏసీ చైర్మెన్ రామగళ్ల పరమేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..చేర్యాల ప్రాంత రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం నిర్మించిన తపాస్ పల్లి రిజర్వాయర్ నీటిని ఈ ప్రాంత రైతుల ప్రయోజనాలకే ఉపయోగించాలి తప్ప ఈ ప్రాంత రైతుల పొలాలను ఎండబెట్టి ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. భూగర్భ జలాలు అడుగంటి పోయి పొలాలు ఎండి పోతున్నాయని వెంటనే నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులను ఏకం చేసి ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

వెంకటపతిని పరామర్శించిన కత్తి కార్తీక



నవతెలంగాణ-దుబ్బాక

అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల వైద్యం చేయించుకున్న అక్బర్ పేట భూంపల్లి మండలం ఎనగుర్తి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎం.వెంకటపతి ని బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ పరామర్శించారు.ఆమె వెంట బీఆర్ఎస్ నేతలు కొత్త దేవిరెడ్డి, రాజు, అనురాధ, రెక్కం శంకర్, స్వామి, రాజు ఉన్నారు.

నీరు వచ్చే అవకాశం ఉన్న అడ్డుకుంటున్న రైతులు

- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-తొగుట

దేశానికి తలమానికం రాష్ట్రానికి దిక్సూచి, రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలకు నీరు పారుతుంది మండలంలో మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేశారు. ప్రాజెక్టు ఉన్న మండలంలో 4 గ్రామాలకు సంబందించిన కొన్ని చెరు వులకు నీరు పారుతుంది. నియోజ వర్గంలోని కొన్ని గ్రామాలకు నీరు పారుతుంది. ఏమి భూమి కోల్పోని సిద్దిపేట, సిరిసిల్లా నియోజకవర్గ లలో అన్ని గ్రామాలకు, అన్ని చెరువుల్లో నీరు చేరుతుంది. మండలంలోని వెంకట్రావుపేట తలాపున గోదావరి జలాలు (మల్లన్న సాగర్) ప్రాజెక్ట్ ఉంది. 2 కిలోమటర్ల దూరంలో గలగల పారుతున్న కూడవెల్లి వాగు కానీ గ్రమానికి సంబందించిన చెరువుల్లోకి నీరు రాదు. గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలో లింగా పూర్ కెనాల్ ఉంది. అక్కడ నుండి లింగాపూర్ గోకులోని చెరువు ద్వారా గొలుసుకట్టు ఆధారంగా వెంకట్రావుపేట సోమి నేని కుంట, వనం చర్లకు నీరును విడుదల చేసే అవకాశం ఉన్న ఆ గ్రామం సంబంధిన రైతులు నీరు విడుదలను అడ్డుకుంటున్నారు. గ్రామ రైతులు పలు మార్లు వెళ్లి అక్కడ రైతులతో మాట్లాడిన వారు కనికరించడం లేదు. ఈ విషయం ప్రజా ప్రతినిధులు, అధికారులతో సైతం విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మా పంటలు ఎండిపో తున్నాయని రైతులు ఎంత చెప్పినా పట్టించుకోని పాలకులు, అధికారులు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండలంలోని అన్ని గ్రామాలకు, అన్ని చెరువులకు నిరు అందించాలని కోరుతున్నారు. ముఖ్యంగా లింగపూర్ నుండి వెంకట్రావుపేటకు నీరు అందించేందుకు అధికారులు, ప్రజా ప్రతి నిధులు కలగజేసుకొని పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

జాలపల్లి గ్రామవాసికి అత్యుత్తమ ప్రిన్సిపాల్ అవార్డు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన గంగారబోయిన బాలయ్య, మహారాష్ట్ర రాష్ట్రంలో సీబీఎస్సీ పాఠశాల ప్రిన్సిపాల్‌గా సేవలందిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖ 2025, స్వామి వివేకానంద జాతీయ అవార్డుకు అత్యుత్తమ ప్రిన్సిపల్ పురస్కారానికి ఎంపికై అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయి నుంచి గంగారబోయిన బాలయ్య, చదువుకొని అత్యుత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు అందుకోవడం అభినందనీయమని కొనియాడారు. గంగారబోయిన బాలయ్య సీబీఎస్ఈ పాఠశాల ప్రిన్సిపల్‌గా పని చేస్తూ తక్కువ కాలంలోనే వివిధ సృజనాత్మకత. కార్యక్రమాల ద్వారా పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషించారని తెలిపారు. గణితంలో నాణ్యమైన బోధన అందించేందుకు అనేక విద్యా కార్యక్రమాలను అమలు చేసేవారని తెలిపారు. గ్రామస్తులు సైతం హర్షం వ్యక్తం చేశారు.

గొల్ల స్వామి కుటుంబానికి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ అందజేత

- ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ సోమయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రమాదవశత్తు ఇండియన్ గ్యాస్ డెలివరీ బాయ్ గొల్ల స్వామి గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశత్తు మృతి చెందాడు. రెక్క ఆడితే గాని డొక్కాడని కుటుంబంలో పెద్దదిక్కు అయినా స్వామి మృతి చెందడం బాధాకరమని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ సోమయ్య అన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్‌గా పని చేసిన గొల్ల స్వామికి ఇండియన్ ఆయిల్ ఏజెన్సీ అండగా నిలిచింది. రూ.10 లక్షల ఇన్సూరెన్స్ డబ్బులను వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ ఏజెన్సీ యజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



ఫైల్

నవతెలంగాణ- రాయపోల్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు, రాయపోల్ పోలీసులు కథనం ప్రకారం వివరాలు.. రాయపోల్ మండలం వీరానగర్ గ్రామానికి చెందిన జాలిగామ ఐలయ్య(35) అంకిరెడ్డిపల్లి గ్రామంలోని హార్డ్వేర్ షాప్‌లో సిమెంట్ లారీ లోడ్ ఖాళీ చేయడానికి దినసరి కూలీగా వెళ్లాడు. సిమెంట్ ఖాళీ చేసిన అనంతరం షాపు వద్ద నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా అజాగ్రత్తగా అతివేగంగా తప్పుడు మార్గంలో నలుపు రంగు కారు వెనకాల నుంచి వచ్చి ఐలయ్యను బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఐలయ్య ఎక్కడికి అక్కడే మృతి చెందాడు. కారులోని వ్యక్తి కారు ఆపకుండా తప్పించుకొని కారుతో సహ పారిపోవడంతో ఏ వాహనం ఢీ కొట్టిందో తెలియడం లేదు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గజ్వేల్ - చేగుంట రోడ్డుపై బైఠాయించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ధర్నా విరమించేది లేదని ఆందోళన ఉధృతం చేశారు. అక్కడికి రాయపోల్ ఎస్సై రఘుపతి, తొగుట సిఐ షేక్ లతీఫ్ సిబ్బందితో కారు వివరాల కోసం విచారణ చేపట్టగా వర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి చెందిన గౌరయ్యగారి ప్రకాష్ గౌడ్‌గా గుర్తించారు. వెంటనే అతనిపై కేసు నమోదు చేస్తామని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుడు ఐలయ్యకు భార్య ఎల్లవ్వ, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

చిన్న బ్రహ్మయ్యకు ఘనంగా సన్మానం



నవతెలంగాణ-మర్కుక్

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎస్‌సీఈఆర్‌టీ తెలంగాణ నుంచి మర్కుక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుం టలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేస్తున్న చిన్న బ్రహ్మయ్య ఎంపిక కావడం పట్ల పీఆర్టీయూ మర్కుక్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా టి పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అదరాసపల్లి శశిధర శర్మ హాజరై చిన్న బ్రహ్మయ్యను ఘనంగా సన్మానిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిత్తశుద్ధి , నిబద్ధత గల ఉపాధ్యా యులు ఉండడం పీఆర్టీయూ సంఘానికి ఎంతో బలం చేకూరు తుందన్నారు. పలు మార్లు జాతీయ రాష్ట్రస్థాయి పురస్కారాలు తీసుకున్న చిన్న బ్రహ్మయ్యకు జాతీయ సైన్స్ దినోత్సవం రోజున వ్యక్తిగత ఉపాధ్యాయ అంశంపై ఎంపిక కావడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో టి పీఆర్టీయూ బాధ్యులు యాదిరెడ్డి, రజిత, ఈవీఎస్ రెడ్డి కేశవరెడ్డి, ప తదితరులున్నారు .

సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సీపీఐ(ఎం)

- సీపీఐ(ఎం)ను స్థానిక ఎన్నికల్లో గెలిపించండి
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రజలను కోరారు. మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన బుధవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ..పోరాడే గొంతుకలను స్థానిక ఎన్నికల్లో గెలిపించడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజలకు త్రాగు, సాగు నీరు అందించాలని, ఉపాధి హామీ కూలీల సమస్యలపై,రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, గిట్టు బాటు ధరలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవక తవకలు, అవినీతి పై, బీడి కార్మికులు, హమాలీ, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పై స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న తమ పార్టీ అభ్యర్థులను రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిపించాలన్నారు. పోరాడే గొంతుకల ద్వారా సమస్యలు వెలుగులోకి వస్తాయని పోరాడి పరిష్కారం చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బండకింది అరుణ్ కుమార్, బడ్డిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, తాడూరి రవీందర్, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల కార్యదర్శి ఎండి. షఫీ, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

దేవునూరి రవీందర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం



నవతెలంగాణ-సిద్దిపేట

ఉమ్మడి మెదక్ కరీంనగర్ నిజాంబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన ప్రముఖ లాయర్, సిద్దిపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దేవుని రవీందర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఎలక్ట్రిసిటీ 1104 యూనియన్ నాయకులు అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో రవీందర్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులకు ఉచితంగా న్యాయ సేవలు అందించిన గొప్ప సేవ పరుడు రవీందర్ అన్నారు. నేటికీ అనేకమంది పేదలకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తున్నాడని కొనియాడారు. పట్టబద్రులు, వివిధ ఉద్యోగులు అందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేవుని రవీందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి దేవునూరి రవీందర్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

- కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటానాని కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్ మాజీ సర్పంచ్ సదశివ రెడ్డి నానమ్మ ఆలూరి మణెమ్మ మృతదేహన్ని నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఇరుకోడు గ్రామం కాంగ్రెస్ నాయకులు గణపవరం ప్రవీణ్ తాత గణపురం నర్సయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబంను పరామర్శించారు. నారాయణరావు పేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బంధారం రమేష్ గౌడ్ తమ్ముడు నవీన్ గౌడ్ గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు మంద పాండు, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, కోదాడి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు,

కేసీఆర్ జన్మదిన వేడుకల కోసం సన్నాహక సమావేశం



నవతెలంగాణ-మర్కుక్

మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు పురస్కరించుకొని ఫిబ్రవరి 17న కేసీఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లిలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని మాజీ సర్పంచ్ భాగ్య ,పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజు, ఎర్రవల్లి మాజీ ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణలు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ఎర్రవల్లి గ్రామానికి చేసిన అభివృద్ధితో , ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈనెల 17న కేసీఆర్ జన్మదినం సందర్భంగా గ్రామస్తులంతా కలిసి ఎర్రవల్లి గ్రామపోచమ్మ ఆలయం వద్ద సుదర్శన యాగం, ఆయుష్య హెూమం నిర్వహిస్తున్నామని ఊరంతా పండగగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదానం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కనకయ్య, నాయకులు వెంకటరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు గీసు మల్లేశం, పరశురాములు, శ్రీశైలం యాదవ్,నవీన్, యాదగిరి ,శేఖర్ , యువకులు చెన్ రాజ్ వెంకటేశం , తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

అప్పుల బాధతో గజ్వేల్ మండల పరిధిలోని గిరిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర బండారి రవీందర్ మృతి చెందారు. బుధవారం మృతుడు రవీందర్ కుటుంబాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శిం చారు. మృతుడు ఆర్థిక బాధలు తట్టుకోలేక మృతి చెందడం తో కుటుంబనికి పెద్ద దిక్కు లేకుండా పోవడం బాధాకరమ ని విచారం వ్యక్తం చేశారు. ఇటీవలే రవీందర్ తండ్రి మల్ల య్య ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని గుర్తుకు చేశారు. మృతునికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నార న్నారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ రూ.10 వేలు ఆర్థిక సాయం అందచేయడం జరిగింద న్నా రు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండ ల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ సీనియర్ నాయకుడు విష్ణు రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, నాయకులు యాదగిరి, బిక్షపతి, నరేష్ ,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.